RNI TELTEL/2024/89620

నేటి **శుభోదయ**

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 352, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, మంగళవారం - 01 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచిస్తున్నట్లుగా ఉంది



మోదీ పదేళ్లలో ఎప్పుడూ ఆరెస్సెస్ కార్యాలయానికి వెళ్లలేదన్న సంజయ్ రౌత్

పదవీ విరమణ చేయాలనే ఆలోచనతోనే వెళ్లి ఉంటారని వ్యాఖ్య

మోదీ నాయకత్వంలో ఇంకా చాలాకాలం పని చేస్తామన్న ఫడ్నవీస్

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి...

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ



ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన

సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన

పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు

## అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం



**న్యూఢిల్లీ,:** అరుణాచల్ ప్రదేశ్ లో భూకంపం సంభవించింది. సోమవారం మధ్యాహ్నం 2:38 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమి కేంద్రంగా భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, భూ ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ,

## ఔరంగజేబ్ సమాధిపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



- ఔరంగజేబ్ సమాధిని కూల్చివేస్తామన్న రాజాసింగ్
- మహారాష్ట్ర హిందువులకు మద్దతుగా తెలంగాణ హిందువులు వెళతారని వ్యాఖ్య
- మోదీ అజెండాలో భారత్‌ ను హిందూ దేశంగా మారుస్తామనే ప్రకటన ఉండాలని విన్నపం

# హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి

**ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచిబెదిరింపులు వస్తున్నాయన్న సన్ రైజర్స్ ప్రతినిధి**

- ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం
- హెచ్‌సీఏపై వస్తోన్న ఆరోపణల మీద విచారణ జరపాలని సీఎం ఆదేశాలు



**హైదరాబాద్, :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐపీఎల్ టిక్కెట్లు, పాసుల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని సన్ రైజర్స్ హైదరాబాద్ ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి బెదిరింపులు ఎదురువుతున్నాయని ఆరోపణలు వచ్చాయని, ఈ అంశంపై తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వాన్ గార్డ్ సంస్థ సీఈవో, ప్రతినిధులు



హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వాన్ గార్డ్ సీఈవో వెల్లడి

దేశంలోనే తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు వెల్లడి

2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న సీఈవో

## ఇదేనా సనాతన ధర్మం?... దేవుడు అన్నీ గమనిస్తున్నాడు



తిరుమల శ్రీవారికి నిద్ర కరువు అంటూ ఓ పత్రికలో కథనం

సామాన్య భక్తులకు దర్శనాలు తగ్గించి... బ్రేక్ దర్శనాలు పెంచారన్న రోజా

సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బున్న వారికే అవకాశం కల్పిస్తున్నారని విమర్శలు

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్




- ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు
- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందన్న పవన్
- ఆ సమయంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం

**అమరావతి,:** ఏపీ ఉపాధి హామీ పథకంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన

# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది

- 10 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న మంత్రి
- ఏపీ ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిదని వ్యాఖ్య
- విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతామని వెల్లడి
- తాజ్-వరుణ్ బే శాండ్స్ హొటల్ కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన




**అమరావతి,:** "బ్రాండ్ బాబు తిరిగి వచ్చాడు... దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది. ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10 నెలల చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం. వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగాం" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్-వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హొటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేశ్, తన తల్లి భువనేశ్వరితో

# ఏపీలో కక్ష రాజకీయాలకు బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు

- మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయాలు
- "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
- బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు"
- లింగమయ్య కుటుంబానికి అండగా..
- వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం




**గుంటూరు,:** కూటమి పాలనలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ చేస్తున్న అరాచకాలను, అఘాయిత్యాలను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయానికి.. తాజాగా రాప్తాడులో బలైన వైఎస్సార్సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి



- చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి
- పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..!




ఓరుగల్లు: ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

### భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు మిగతా 2లో

## మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచిస్తున్నట్లుగా ఉంది

**న్యూఢిల్లీ,:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచనలో ఉన్నారేమోనని, అందుకే ఆయన ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లి ఉండవచ్చని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. మోదీ నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ, గత పదేళ్లలో ఆయన ఎప్పుడూ ఆ కార్యాలయానికి వెళ్లలేదని, ఇప్పుడు వెళ్లడానికి ముఖ్య కారణం ఏదైనా ఉండి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. తన పదవీ విరమణ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో చర్చలు జరపడానికి ఆయన అక్కడికి వెళ్లి ఉంటారని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు తాను భావిస్తున్నానని, వారు తదుపరి బీజేపీ చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాల నుంచి విరమించాలని కోరుకుంటున్నట్లుగా ఉందని ఆయన అన్నారు. అందుకే ప్రధాని మోదీ మోహన్ భగవత్‌ను కలిసి పదవీ విరమణ పత్రాన్ని సమర్పించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని తాను బలంగా విశ్వసిస్తున్నానని సంజయ్ రౌత్ అన్నారు.

సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై స్పందించిన ఫడ్నవీస్

సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలు అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. నరేంద్ర మోదీ 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తొలిసారిగా ఆదివారం నాడు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి...
### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

**న్యూఢిల్లీ,:** కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం

**న్యూఢిల్లీ,:** అరుణాచల్ ప్రదేశ్ లో భూకంపం సంభవించింది. సోమవారం మధ్యాహ్నం 2:38 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమి కేంద్రంగా భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, భూ ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, గత మూడు రోజులుగా భూకంపం అంటేనే ప్రజలు వణికిపోతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం మయన్మార్ , థాయ్‌లాండ్ దేశాలను నిమిషాల వ్యవధిలోనే అత్యంత శక్తిమంతమైన భూకంపాలు వణికించిన విషయం తెలిసిందే. ఈ విపత్తు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముఖ్యంగా మయన్మార్‌లో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తులో 2,028 మంది మరణించినట్లు మయన్మార్ సైన్యాన్ని ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. సుమారు 3,408 మంది గాయపడ్డట్లు పేర్కొంది. 300 మంది ఆచూకీ గల్లంతైనట్లు తెలిపింది. అయితే, మయన్మార్ స్టేట్ మీడియా మాత్రం 1700 మంది మరణించినట్లు వెల్లడించింది. మరోవైపు థాయ్‌లాండ్‌లోనూ పలువరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి ప్రకోపానికి భారీ భవంతులు పేకమేడల్లా కూలిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశముందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేస్తున్నది.

## ఔరంగజేబ్ సమాధిపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, :** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి అంశం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వివాదానికి కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఈ అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఔరంగజేబ్ సమాధిని కూల్చి వేస్తామని, సముద్రంలో పడేస్తామని ఆయన అన్నారు. అవసరమైతే మహారాష్ట్ర హిందువులకు మద్దతుగా తెలంగాణ హిందువులు వెళతారని చెప్పారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయిన తర్వాత ఔరంగజేబ్, బాబర్ వారసులు ఆందోళనకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అజెండాలో భారత్ ను హిందూ దేశంగా మారుస్తామనే ప్రకటన ఉండాలని రాజాసింగ్ కోరారు. వచ్చే ఎన్నికలు హిందూ దేశ భవిష్యత్తు, కాశీ, మథుర అంశాలపై ఆధారపడతాయని చెప్పారు. గత ఏడాది శ్రీరామనవమి శోభాయాత్రకు పోలీసులు అనుమతిని నిరాకరించారని... ఎంఐఎం ఆదేశాలతోనే ఇలా జరిగిందని మండిపడ్డారు. శోభాయాత్రకు ఈసారి దరఖాస్తు కూడా చేయలేదని చెప్పారు. ఔరంగజేబ్ సమాధి వివాదంలోకి వెళితే... సమాధిని కూల్చివేయాలంటూ ఇటీవల డిమాండ్లు వినిపించాయి. దీంతో మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్ లో ఉన్న ఔరంగజేబ్ సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. వివాదం చాలా సున్నితమైన అంశం కావడంతో... పలు ప్రాంతాల్లో పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో అక్కడ చోటుచేసుకున్న ఘర్షణలు ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. కొందరు వ్యక్తులు విధుల్లో ఉన్న మహిళా పోలీసు అధికారితో అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదయింది. నాగపూర్ లో జరిగిన అల్లర్లకు సూత్రధారిగా భావిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.

## ఇదేనా సనాతన ధర్మం?... దేవుడు అన్నీ గమనిస్తున్నాడు

**అమరావతి,:** కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు... చివరికి ఆ దేవదేవుడికి కూడా నిద్ర లేకుండా పోతోందని పేర్కొన్నారు. జగనన్న పాలనలో తిరుమలలో రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు దర్శన భాగ్యం ఉండేదని, కానీ ఇప్పుడు స్వామికి నిద్ర లేకుండా చేస్తూ, భక్తుల సంఖ్యను తగ్గిస్తున్నారని విమర్శించారు. దర్శనాల సంఖ్యను 60 వేల వరకు పరిమితం చేస్తూ... రోజుకు 7 వేల నుంచి 10 వేల బ్రేక్ దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ టీటీడీని తప్పుబట్టారు. దీంతో సామాన్య భక్తులకు స్వామి దర్శనం మరింత దూరమవుతోందని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బు ఉన్న వారికే దర్శన అవకాశం కల్పిస్తున్నారని... ఇదేనా కూటమి, పవన్ కల్యాణ్, బీజేపీ సనాతన ధర్మం? ఇదేనా చంద్రబాబు గారి నమూనా ప్రక్షాళన? అంటూ మండిపడ్డారు. భగవంతుడు అన్నీ గమనిస్తున్నాడు అంటూ రోజా ట్వీట్ చేశారు. 'ఏడుకొండల స్వామికి కునుకు కరవు' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కూడా రోజా పంచుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
## వాన్ గార్డ్ సంస్థ సీఈవో, ప్రతినిధులు

**హైదరాబాద్, :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వాన్ గార్డ్ సంస్థ సీఈవో సమావేశమయ్యారు. అనంతరం సీఈవో మరియు కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే దాదాపు 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ, డేటా సెంటర్, మొబైల్ ఇంజినీరింగ్ రంగాల్లో నిపుణులకు తమ సంస్థల్లో అవకాశాలు లభిస్తాయని వాన్ గార్డ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాల వల్లే హైదరాబాద్‌ను ఎంచుకున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా, అన్ని రంగాల నిపుణులు హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నారని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ కేపబులిటీ సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో రెండే రెండు
## బంగారు కుటుంబాలు ఉన్నాయి



**అమరావతి,:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా పాతర వేశారని మండిపడ్డారు. పీ4 పేరుతో రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది

మొదటి పేజి తరువాయి



మంత్రి లోకేశ్, తన తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్-వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లూలూ వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి" అని మంత్రి లోకేశ్ అన్నారు.

విశాఖలో ఐటీ ద్వారా 5లక్షల ఉద్యోగాలు...

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబు నాయుడు గారిని 53 రోజులు జైలులో నిర్బంధించినప్పుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. మా అధినేత చంద్రబాబు రామతీర్థం వెళుతుంటే దంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేశ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5 ఏళ్లలో 50 వేల హోటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తి కాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

విశాఖను ఇన్నోవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం...

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో రూ. 500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హోటల్, గ్రేడ్-ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్-1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హోటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్త తరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం...

ఆంధ్రప్రదేశ్ లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్‌టీపీసీ, ఎల్‌జీ, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు రూ. 8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు ప్రస్తుతం ఏపీ సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడమేగాక ఏపీ భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. మా ప్రభుత్వంపై నమ్మకంతో విశాఖనగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్-వరుణ్ గ్రూప్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్రప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేశాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునరుజ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిరమైన ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాయి. ఈ క్రమంలో విశాఖపట్నం ఏపీకి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చి దిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేద్దాం.

విశాఖకే మణిహారంగా తాజ్-వరుణ్ బీచ్ శ్యాండ్స్...

హెరిటేజ్ గ్రూప్ ఎండీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ.... వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన నిర్మితం కానున్న తాజ్-వరుణ్ బే శ్యాండ్స్ హోటల్ విశాఖనగరానికేగాక ఏపీకే మణిహారంగా నిలువబోతోందని తెలిపారు. వరుణ్ గ్రూప్ అధినేత ప్రభు కిశోర్ టీమ్ వర్క్ తో ఈ కొత్తప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేస్తారని అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రభు కిశోర్ తమ కుటుంబానికి ఎల్లవేళలా అప్యాయత కనబరుస్తూ మద్దతుగా నిలిచారని, ఆయన వండర్ ఫుల్, డిసిప్లెయిన్ ఎంటర్ ప్రెన్యూర్ అని అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా హుందాగా నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తూ సంస్థను విజయపథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రభు కిశోర్ విజయం వెనుక ఆయన భార్య లక్ష్మి పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిశోర్, ఎండీ వరుణ్ దేవ్, డైరక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, విశాఖ ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ, ఏసీఏ మాజీ చైర్మన్ గంగరాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కక్ష రాజకీయాలకు
## బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు



కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఏపీలో చట్టబద్ధపాలన లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి. రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు. రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి. బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారాయన. రామగిరి మండల ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకాల వెనుక పోలీసుల వైఫల్యం తీవ్రంగా ఉంది. రామగిరిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నేతల దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురై ఎన్నికలను బహిష్కరించారు. అయినా పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ పైగా వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం.

లింగమయ్య కుటుంబానికి అండగా..

కురబ లింగమయ్య హత్యను ఖండిస్తున్నా. అధికారపార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. వారి దాడులను వ్యతిరేకించినందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ బీసీ కార్యకర్తను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారు. అధికార పార్టీ నేతల దారుణాలను అడ్డుకోవడంలో.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగింది. కురుబ లింగమయ్య కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. లింగమయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.

## హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్
## వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి



హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం కాంప్లిమెంటరీ టిక్కెట్లను కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం కలిగిన ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్సు టిక్కెట్లు కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమేనని, కాబట్టి అదనంగా 20 టిక్కెట్లు కేటాయించాలని అడిగారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో హెచ్‌సీఏ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని ఆదేశించారు.

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా
## బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..!

మొదటి పేజి తరువాయి




మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు.

### పది లక్షల జన సమీకరణ లక్ష్యం

బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు దాదాపు పది లక్షల మంది జనాభాను సమీకరించాలని ప్లాన్ చేస్తున్నారు .

### బహిరంగ సభతో సత్తా చాటాలనే ప్లాన్

ఈ రజతోత్సవ సభతో పార్టీ సత్తా చాటాలని ప్లాన్ చేస్తున్న గులాబీ నేతలు రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఈ సభకు జన సేకరణతో పాటు సభకు వచ్చే వారికి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కల్పించడానికి సిద్ధమవుతున్నారు. చింతలపల్లి, దామెర శివారులోని స్థలాన్ని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే అక్కడ కొంతమంది రైతులతో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా తీసుకున్నారు.

### ట్రాఫిక్ ప్రాబ్లమ్ లేకుండా రూట్ మ్యాప్ , ఏర్పాట్లు

సభకు తరలి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య చోటు చేసుకోకుండా రూట్ మ్యాప్ ను సైతం సిద్ధం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు 40 నుంచి 50 వేల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం పైన ఫోకస్ చేశారు. ఎక్కడికక్కడ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సభను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సభకు వచ్చే జనాల కోసం పదిలక్షల వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని నిర్ణయించారు.

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో
## రూ. 250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి



మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని పవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలనలో అనేక అవకతవకలు బయటపడ్డాయని, ఉపాధి హామీ కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు. ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం అనేది కేంద్రం పరిధిలో ఉంటుందని పవన్ వెల్లడించారు.

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం..
## ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, ఇండియాలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇక ఈ నెల 29న కూడా ఆనంద్ మహీంద్రా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ ఒక వీడియోను షేర్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ... పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు మేడ్ ఇన్ ఏపీ ఉత్పత్తి చేరడం, వరల్డ్‌వైడ్‌గా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు చేశాం



హిసార్ (హర్యానా) : ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల క్లోను ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించింది' అని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నాం' అని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



ఆమనగల్లు(నేటి శుభోదయ): రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నెలరోజుల ఉపవాసం దీక్షలు ముగియడంతో ముస్లింలు ఉదయాన్నే అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.వేడుకలు ఈద్ -ఉల్-ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద



నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు ఉండగా ఉన్నారన్నారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆత్మీయ ఆలింగనలతో ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.రంజాన్‌ను పురస్కరించుకుని ఆమనగల్లు లోని ఈద్గా గాల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈద్గాకు పెద్ద ఎత్తున ముస్లింలు తరలివచ్చి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు.కాగా ఎక్కడ చూసిన సందడి వాతావరణం కనిపించింది. నూతన వస్త్రాలను ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలను ముస్లింలు అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ మాసం అంతా కఠిన నియమాలతో ఉపవాస దీక్ష పాటించిన ముస్లిం సోదరులు ఆదివారం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.పలు మసీదులలో ఉదయం 8 గంటల నుంచి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.ప్రవచనాలు ఖురాన్ పఠనం చేశారు.రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ కుటుంబ సభ్యులకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కులాహంకారంతో బీసీ బిడ్డని కొట్టి చంపిన ఆధిపత్య కుల నాయకులు



**(నేటి శుభోదయ):** నందమూరు గ్రామం వీరవాసం మండలం భీమవరం నియోజకవర్గం పశ్చిమ గోదావరి జిల్లా కు చెందిన కాసాని రాజేష్ అనే 15 ఏండ్ల గౌడ బిడ్డ పై దాడి చేసిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుని సోదరుని కుమారులు కాపు కులానికి చెందిన 30 మరియు 35 సంవత్సరాల వయస్సు కల వ్యక్తులు. మైనర్ బాలుడు అని చూడకుండా చెంపలపై దారుణం గా కొట్టి కింద పడేసి గుండెలపై గుద్దడంతో శ్వాస ఆడక కింద పడి పోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకు పోవడం జరిగింది. ఆసుపత్రి వారు అప్పటికే మరణించడం జరిగింది అని తెలపడం జరిగింది. నిందుతులను కఠినంగా శిక్షించే వరకు పోరాటం చెల్సిన భాద్యత అన్ని గౌడ సంఘాల నాయకులుపై ఉన్నది. తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి జిల్లాలలో బీసీ బిడ్డలపై కాపుల దౌర్జన్యం ఎక్కువైనది ప్రభుత్వం వారి వారి ప్రయోజనం కోసం బీసీ లను జనసేన పార్టీ నాయకులకు బలి పశువులగా చేయడం ఎంత వరకు సమంజమో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చెంద్రబాబు నాయుడు గారు ఆలోచించుకోవాలి. ఆంధ్రప్రదేశ్ లో బీసీ రక్షణ చట్టం ఎప్పుడు తెస్తారో తెలియజేయాలనీ జై గౌడ సేన జాతీయ సంఘం నుండి కోరుతున్నాము..

## ఎర్ర జండా ముద్దు బిడ్డ కామ్రేడ్ బుర్రి నర్సింహా గారి అమ్మా గారు కామ్రేడ్ బుర్రి సత్తక్క అనారోగ్యంతో రాత్రి చని పోవడ జరిగింది



ఇబ్రహీంపట్నం మార్చ్ 31 (నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని ధర్మ న్నగుడా గ్రామంలో సీపీఎం పార్టీ కోసం కడదాకా ఎర్రజండకు అండగా నిలబడింది గ్రామంలో 1994 -96 లో బిజెపి పార్టీ .సీపీఎం పార్టీని లేకుండా చేయాలని జరిగిన వరస దాడులలో శతృవు దాడులకు భయపడకుండా కొంగు నడుముకు చుట్టి మహిళలను పోగేసి ఖబర్దార్ అని ఎదురొడ్డి నిలిచి పోరాడింది 1994 లో 3గ్రామాల ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు 64 మంది జైలుకు పోయిన ధైర్యంగా వుండి పార్టీని కాపాడిన ధైర్యశాలి చని పోవడం పార్టీకి తీరని నష్టం సత్తక్క పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి అంజయ్య పార్టీ మండల కమిటి సభ్యులు ఎం బాల్ రాజ్ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ ఎం శ్రీమన్నారాయణ మాజీ సర్పంచి ఎం భాషయ్య శాఖ కార్యదర్శి పి రమేశ్ ఎం రాములు ఎం సత్తయ్య ఎన్ సత్తయ్య నవీన్ రామకృష్ణ బి శేఖర్ బి సంజీవ రామారావు కె రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## బుచ్చయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి జారిపడి గీత కార్మికుడు పాశం బుచ్చయ్య గౌడ్ మృతి**

**సంఘటన స్థలానికి చేరుకుని పరామర్శించిన మంచాలమండలం సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్.రెడ్డి**



ఇబ్రహీంపట్నం మార్చ్ 31(నేటి శుభోదయ): మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి గీత కార్మికుడు పాశం బుచ్చయ్య గౌడ్ (70) మృతి చెందాడు బుచ్చయ్య గౌడ్ కు ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు బుచ్చయ్య గౌడ్ మారణ వార్త విన్న మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్. వెదిరె. హన్మంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికుడు బుచ్చయ్య గౌడ్ కు. ప్రభుత్వ నుండే వచ్చే బీమా ఇంకా ఎలాంటి బెనిఫిట్స్ వచ్చేది ఉన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం తొందరగా అందేలా కృషి చేస్తాను అన్నారు కాంగ్రెస్ ఈ కార్యక్రమంలోఆరుట్ల గౌడ సంఘం అధ్యక్షుడు తంగడి పల్లి నరేందర్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు గీత కార్మికుడు బుచ్చయ్య గౌడ్ మృత దేహాన్ని పరమర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు

# మతసామరస్యానికి వేదిక కొత్తగూడెం నియోజకవర్గం

**బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది.**

**వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాం.**

**రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదు.**

**మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కుల కు ప్రమాదం.**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల ల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చ్ 31, (నేటి శుభోదయ): కొత్తగూడెం అనాది నుంచి మాతార సమరస్యాని కి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి



ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందు కు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో.రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్న వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి - డైరెక్టర్ జెనిగే. వెంకటేష్ యాదవ్



ఇబ్రహీంపట్నం మార్చ్ 31 ( నేటి శుభోదయ): మంచాల మండలంలో రంజాన్ పండుగ సందర్భంగా ఆరుట్ల గ్రామంలో ఉన్న ఈద్గా దగ్గరకు వెళ్లి. హాలయి బాలయి తీసుకుం టూ.రంజాన్.పండుగ. ముస్లిం సోదరులకు.శుభాకాంక్షలు.తెలిపిన.మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్. వెదిరె. హన్మంత్ రెడ్డి. డైరెక్టర్లు.జెనిగే వెంకటేష్ యాదవ్. పంది రమేష్ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు. కావాలి బుగ్గ రాము లు.ముదిరాజ్.జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి. సీనియర్ నాయకుడు. మాధగోని జంగయ్య గౌడ్. అనంతరం ముస్లిం సోదరులు. వారి సంప్రదాయ దుస్తులతో సన్మా నించారు.సిర్ కుర్మ సేవించారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు.జిలానీ.సలాం.జానీ. ఖలీల్.సద్దాం.బురన్.గప్పూర్. అమీర్.. పాషా.హజిమ్.సజీన్.చాన్ను తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలలు

**వక్ఫ్ బిల్ నిరసనలు.**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, మార్చ్ 31, (నేటి శుభోదయ): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సోమవారం బూర్గంపాడు మండలం సారపాక పెద్ద మస్జిద్ ఎ దావత్ ఈద్గా తాళ్లగుమ్మూరు లో ఈద్- ఉల్- ఫితర్ నమాజ్ ను ముస్లిం మత పెద్దలతో, ముస్లిం సోదరులతో కలిసి



కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ నమాజును పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినం అందరిలోను సోదర భావాన్ని పెంపొందించి. కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. అనంతరం సుమారు 700 మంది ఈద్గాలో ప్రశాంతమైన వాతావరణంలో నమాజును పాటించి ఒకరిని ఒకరు కలింగం చేసుకొని ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్ 2024 సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నల్ల రిబ్బన్లను ధరించి నిరసనను వ్యక్తం చేస్తూ వక్ఫ్ ఆస్తులు అంటే వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజంలోని ధార్మిక, సాంస్కృతిక, సామాజిక అవసరాలను తీర్చడానికి వ్యక్తులు లేదా సంస్థలు దానం చేసిన ఆస్తులు. ఇవి మసీదులు, మదర్సాలు, సమాధులు, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి సంస్థల నిర్వహణ కు ఉపయోగపడతాయని ఈ ఆస్తులను నిర్వహించడం కోసం వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి అన్న విషయం బిజెపి కేంద్ర ప్రభుత్వం నాయకులు తెలుసుకోవాలని అన్నారు.

## రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాలను పర్యవేక్షించిన యారవ,బొల్లా, ఉప్పలపాటి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పిసిపల్లి): ఏప్రిల్ రెండవ తేదీన రిలయన్స్ సంస్థ కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలంలో నిర్మించ తలపెట్టిన రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాలను పర్యవేక్షించి స్థానిక సిబ్బందికి పలు సూచనలు సూచించిన కనిగిరిఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పామూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు. ఈ కార్యక్రమంలో అబ్బూరి శేషయ్య అబ్బూరి శేషయ్య, వై అస్లీమ్, ఆర్ఆర్ రఫీ, సుభాని, షేక్ ఖాజా రహమతుల్లా, ముబీన మౌలాలి తదితరులు పాల్గొన్నారు

## విలేకర్ల ముసుగులో అక్రమ నిర్మాణాల దగ్గర సక్రమంగా వసూలు చేస్తున్న బ్రోకర్లపై చర్యలు తప్పవు

**- ఎర్ర యాకన్న, అధ్యక్షులు, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్**



సాధనాల వీరేంద్ర**(నేటి శుభోదయ):** కూకట్ పల్లి, ఏప్రిల్ 1,2025.: తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్నలు తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి ఆరోపించారు. సోమవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాల్పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు దరువు అంజన్న చేతులమీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల టవర్స్ వంటి హామీలు తుంగలో తొక్కారని, పస్త కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటివరకు జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అనంతరం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాట్లాడుతూ కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో విలేకరుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కొందరు బ్రోకర్లు హౌసింగ్ సొసైటీల పేరు చెప్పి విలేకరుల మంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ పేరుతో ఎవరు వసూలు చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలదారులు కిషోర్ చారి, కోశాధికారి నగేష్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు మహేష్ చారి, కరుణ కుమార్, హేమంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాలను పర్యవేక్షించిన డాక్టర్ ఉగ్ర

**పర్యవేక్షణలో పాల్గొన్న పామూరు టిడిపి నాయకులు**



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పీసి పల్లి): ఏప్రిల్ రెండవ తేదీన కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలం దివాకరపురం లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు రిలయన్స్ సంస్థ నిర్మిస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నవి. ఆదివారం పామూరు మండల టిడిపి నాయకులతో కలిసి దివాకరపురంలో జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించి నాయకులకు అధికారులకు పలు ముందస్తు జాగ్రత్తలను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, కొండిశెట్టి రమణయ్య, ఆర్ఆర్ రఫీ, వై అస్లీమ్, ఎన్ సాంబయ్య, షేక్ కాజా రహమతుల్లా, తుమ్మ ఆంజనేయులు రెడ్డి, ఉమ్మడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు కొండంత అండ

**పువ్వాడి వెంకటేశ్వర్లు (టిడిపి అధ్యక్షులు పామూరు)**

**పందిటి హరీష్ (టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కనిగిరి)**



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి సహకారంతో! పామూరు పట్టణవాసి దేవకి నవనీతం కి గుండె చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,46,000 చెక్కును పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మరియు టీడీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు పందిటి హరీష్ ల చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ అమీర్ బాబు, మొగుల్లూరి మధు, సోమిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిస్ట్ డా? సునీల్ కుమార్ యాండ్రకు నంది అవార్డు
### అవార్డు పట్ల పలువురు హర్షం




పిఠాపురం, మార్చి 31 (నేటి శుభోదయ ప్రతినిధి) : సీనియర్ జర్నలిస్ట్, ఫిల్మ్ ఆర్టిస్ట్ డా? సునీల్ కుమార్ యాండ్రకు నంది అవార్డు లభించింది. బంగారుతల్లి లఘుచిత్రానికి కథ, స్క్రీన్ప్లే, మాటలు రచించినందుకు శ్రీ విఘేశ్వర ఆర్ట్ సొసైటీ నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా నంది అవార్డుతో




రచయిత డా? సునీల్ కుమార్ యాండ్రను హైదరాబాద్లోని శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. గత 4నెలల క్రితం శ్రీవిశ్వకర్మ క్రియేషన్స్, ఆర్.కె.క్రియేటివ్స్, జి.వి.వి.ఎంటర్ టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మించిన బంగారు తల్లి లఘుచిత్రంలో టిక్టాక్ స్టార్ దుర్గారావు దంపతులు, చైల్డ్ ఆర్టిస్ట్ మంజూశ్రీ, నటులు ఆర్.కె, దాకే సింహాచలం, బాబి, సూరిబాబు, పెద్దాడ వెంకటేశ్వరరావు, ఇతర నటీనటులు నటించిన బంగారు తల్లి లఘుచిత్రం కోమటి రామకృష్ణ (ఆర్.కె) దర్శకత్వం వహించగా టిక్టాక్ స్టార్ దుర్గారావు అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ రిలీజ్ అయ్యింది. రిలీజ్ అయ్యిన అతి కొద్ది కాలంలోనే సుమారు లక్షా 80వేల మంది ప్రేక్షకుల తిలకించి విశేష ఆదరణ కనబరిచారు. ఈ సంధర్భంగా నంది అవార్డు గ్రహీత డా? సునీల్ కుమార్ యాండ్ర మాట్లాడుతూ ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ సొసైటీ ఫౌండర్ ఛైర్మన్ బండారి శ్రీధర్ నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది సంధర్భంగా అవార్డు ప్రధానం చేయడం జరిగిందని, ఈ అవార్డు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, వెండితెర, బుల్లితెర నటుడు జెమిని సురేష్, నటులు దిల్ రమేష్, బి.హెచ్.ఈ.ఎల్.ప్రసాద రావు, సినీయర్ దర్శకులు బాబ్జి, నిర్మాత ముసాఅలీఖాన్, మోడల్ సృజన, జూనియర్ పవన్ కళ్యాణ్, జూనియర్ చంద్రబాబు, సుమిత్ మీడియా సిఈఓ వంశీకృష్ణల చేతుల మీదుగా తీసుకోవడం జరిగిదన్నారు. బంగారు తల్లి చిత్రానికి దర్శకత్వం వహించిన డా? కోమటి రామకృష్ణకు కూడా ఉత్తమ దర్శకుడిగా అవార్డు లభించిందన్నారు. ఈ సంధర్భంగా డా? సునీల్ కుమార్ కు పిఠాపురం పట్టణ ప్రముఖులు, రాజకీయనాయకులు, స్నేహితులు, పాత్రికేయ మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడ్డాది నుండి గంధవరం వరకు ఆర్ - బి రహదారి పునర్నిర్మాణం పనులు కొద్దిరోజుల్లోనే ప్రారంభం



పిఠాపురం, మార్చి 31 (నేటి శుభోదయ ప్రతినిధి) : దీర్ఘకాలిక సమస్య అయిన వడ్డాది నుండి గంధవరం వరకు ఉన్న ఆర్ - బి రహదారి పునర్నిర్మాణం ఆలస్యం అవడం వలన క్షేత్ర స్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు సిఎం రమేష్ దృష్టికి చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు తీసుకువెళ్లారు. అనకాపల్లి కార్యాలయంలో పార్లమెంటు సభ్యులను కలసి ఈ రహదారి దుస్థితి వలన ప్రజలు పడుతున్న ఇక్కట్లు, తరచు జరుగుతున్న ప్రమాదాలవలన అనేకమంది తీవ్ర గాయాలు పలగడం, ప్రాణాలు కోల్పోవడాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లారు. వెనువెంటనే సిఎం రమేష్ ఆర్ - బి శాఖ ఉన్నత అధికారులతోను మరియు కాంట్రాక్ట్ తీసుకొన్న కంపెనీ యజమాన్యంతోను సుధీర్ఘంగా చర్చించి వెంటనే రహదారి నిర్మాణం పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన కాంట్రాక్టు యాజమాన్యం రెండు వారాల్లో పనులు ప్రారింభిస్తామని తెలియచేసారు. ఈ ప్రధాన సమస్యపై ఎంతో శ్రద్ధ తీసుకుంటున్న సిఎం రమేష్ కి చోడవరం నియోజకవర్గ ప్రజల తరఫున జనసేన పార్టీ కృతజ్ఞతలు తెలియచేస్తుందన్నారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు డి.పరమేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కళ్యాణం


శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి కొత్త వెంకటరమణ స్వామి మూలవిరాట్



యాడికి మార్చి 31 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలోని కమలపాడు పంచాయతీ చింతరాయపల్లి సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి దేవస్థానంలో స్వామివారికి కల్యాణోత్సవం పండితులు హరి స్వామి పవన్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణానికి గంగవరం రవితేజ దంపతులు, రవ్వా మధుసూదన్ దంపతులు ఆసీనులై కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రవ్వా ఫ్యామిలీ ఆధ్వర్యంలో రాత్రి భోజనాలు, ఉదయం అల్పాహారము, మధ్యాహ్నము విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అంతా గంగవరం ఫ్యామిలీ ఆధ్వర్యంలో


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

నిర్వహించారు.. యాడికి నుండి కొత్త రాయుడు కొండకు కొంతమంది దాతలు ఉచిత ప్రయాణ సౌకర్యాలు , ప్రసాదం పంపిణీలు లైటింగ్ సౌకర్యము స్వామివారికి కళ్యాణానికి గుడి ప్రాంగణమంతా శుభ్రం చేయించి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయించారు. స్వామి వారి గుడికి సంవత్సరం అంతా సహకారం అందించిన వారికి సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇంకా కొన్ని కుటుంబాల వారు, స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా మజ్జిగ, పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం చంద్రయ్య, శ్రీధర్, శేఖర్, పవన్, రాజా ,గుణ, రవ్వా ఫ్యామిలీ ఆధ్వర్యంలో రవ్వా మోహన్, బాల పుల్లయ్య, పుల్లయ్య, రాము, నితిన్ , శ్రీహరి, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు....

## హిందూ ముస్లిం భాయ్ భాయ్ గా కలిసిమెలిసి ఉండాలి



రాథోడ్ (నేటి శుభోదయ)బోనకల్, మార్చి 31 :- రంజాన్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని రావణుల గ్రామంలో ముస్లిం సోదర, సోదరీమణులకు రావినూతల సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా..సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ , సిపిఎం పార్టీ నాయకులు గుగులోత్ పంతు నాయక్ మాట్లాడుతూ... ఇందు ముస్లింలు బాయ్ బాయ్ గా కలిసిమెలిసి ఉండాలని, రంజాన్ పండుగ అంటే ఒక పవిత్రమైన పర్వదినం అని, ఇలాంటి పర్వదినాన ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్ ,ఒకటో శాఖ ,రెండో శాఖ కార్యదర్శి మంద వీరభద్రం ,డాక్టర్ గోపి ,రైతు సంఘం నాయకులు గురవయ్య ,సిపిఎం నాయకులు ఎస్.కె నన్నే సాబ్, పటాన్ అఫ్జల్, ఎస్.కె మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర, ఎరిక్షన్ బాబు తో కలిసి
### దివాకరపురం లో ఏర్పాట్లను పర్యవేక్షించిన బైరెడ్డి, దారపనేని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పిసి పల్లి): కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలంలోని దివాకరపురం లో ఈనెల రెండవ తేదీ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కృషితో మంత్రివర్యులు నారా లోకేష్, రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ దివాకరపురానికి రానున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ



అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు సభా స్థలిలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వై పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి పర్యవేక్షించారు. రిలయెన్స్ బయోగ్యాస్ ప్లాంటు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఐదేళ్లలో 11వేల మెట్టి టన్నుల సిబిజిని ఉత్పత్తి చేసేందుకు సంకల్పంతో ఉన్నానని, మూడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని రిలయన్స్ సంస్థ స్పష్టం చేసిందని, అందులో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలో బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ తో కలిసి అనంత్ అంబానీ శంకుస్థాపన చేయడం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, సి ఎస్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, వెంకటాద్రి,తోడేటి గోపి, బొబ్బురి రమేష్ , మన్నేపల్లి శ్రీను, ప్రముఖ బిల్డర్ శ్రీనివాస వర్మ,యరసింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, పలువురు అధికారులు, కనిగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన
### కార్యక్రమాలను డాక్టర్ ఉగ్ర తో కలిసి పరిశీలించిన దారపనేని



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పిసి పల్లి) : కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలం దివాకరపురం లో ఈనెల రెండవ తేదీ శంకుస్థాపన జరగనున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కార్యక్రమాలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి పరిశీలించిన కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనిగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. డాక్టర్ ఉగ్ర నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాలు వేగంగా అభివృద్ధి చెందడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మృతుడి కుటుబానికి న్యాయం చేసారా......
### పీ.హెచ్.ఆర్.సి వివరణ కోరగా
### స్పందించని హెచ్.ఆర్ సత్య శ్రీనివాస్



మీడియా తో మాట్లాడుతున్న పి హెచ్ ఆర్ సి సభ్యులు

యాడికి, మార్చి 31 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలోని బోయరెడ్డిపల్లి వద్ద ఉన్న అదాని సిమెంట్ ఫ్యాక్టరీలో 2024 డిసెంబరు 18న యాడికి మండలం బోయరెడ్డిపల్లి వద్ద ఉన్న దాని సిమెంట్ ఫ్యాక్టరీలో కూలర్లో మరమ్మతులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడగా, ఒకరు మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఉద్యోగి, నిట్టూరు గ్రామానికి చెందిన గూడూరు షణ్ముకానందరెడ్డి (30) బెంగళూరులో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.మరమ్మతులు చేపట్టడానికి వెళ్లిన కార్మికులు కూలర్ తలుపులను ఒక్కసారిగా తెరవడంతో


ఫ్యాక్టరీ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

నిప్పుకణికలు ఎగిరి వారిపై పడ్డాయి. గాయపడ్డ షణ్ముకానందరెడ్డిని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించగా మూడున్నర నెలలుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.విషయం తెలుకున్న పీ.హెచ్.ఆర్.సి సభ్యులు అదాని సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్.ఆర్ సత్య శ్రీనివాస్ ను కలిసి మృతుడి కుటుబానికి న్యాయం చేశారా అని వివరణ కోరగా కనీసం సమాధానం కూడా చెప్పలేదని మండిపడ్డారు. మృతుడి కుటుంబీకులను కలిసి వారి కోరిక మేరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. తరచు ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం డబ్బుతో ప్రజల ప్రాణాలను కొంటూ నిర్లక్ష్యం వహిస్తుందని, సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అదాని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ పీపుల్ హ్యూమన్ రైట్స్ జనరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి,పీపుల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి, పీపుల్స్ హ్యూమన్ రేట్స్ జిల్లా ప్రెసిడెంట్ విశ్వనాథ్,జిల్లా సెక్రెటరీ లింగం చంద్రశేఖర్ , జాయింట్ సెక్రటరీ కుండా లక్ష్మీ నారాయణ,తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి, సెక్రెటరీ చింతా తిరుమలేష్, జాయింట్ సెక్రటరీ మూలింటి శివప్రసాద్, , తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న కడ్తాల్ మండలానికి హరీష్ రావు రాక
### స్థానిక నాయకులతో కలిసి హరీష్ రావు సభా స్థలిని పరిశీలిస్తున్న
### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్(నేటి శుభోదయ): ఏప్రిల్ 2న కడ్తాల్ మండలానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు రానున్న సందర్భంలో సోమవారం చరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సభా స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి,మాజీ సర్పంచులు నరసింహ గౌడ్,యాదయ్య, రవీందర్ రెడ్డి,హరిచంద్ నాయక్,భాగ్యమ్మ,జంగయ్య,మాజీ ఎంపిటిసిలు లచ్చి రామ్ నాయక్,ప్రియా రమేష్,రైతు కోఆర్డినేటర్ వీరయ్య,నాయకులు రామకృష్ణ, జంగయ్య,శ్రీను, అంజి, సోమ్లా,బాబూజీ,రాజేష్,వినోద్,గోపాల్, వెంకటయ్య,రాజు, పర్వతాలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు
### చలివేంద్రాన్ని ప్రారంభించిన సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్




(నేటి శుభోదయ)పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: సుల్తానాబాద్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పక్కన యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది దీనికి ముఖ్య అతిథిగా సామాజికవేత్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి సోమవారం అంగడి(సంత) జరుగుతుందని ఇక్కడికి పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నుండి రైతులు మరియు దళారులు వచ్చి కూరగాయలు విక్రయిస్తూ ఉంటారని దేశంలో ఐదు రాష్ట్రాల నుండి సుల్తానాబాద్ లో ఉండి వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు వచ్చి వారి కావాల్సిన నిత్యవసర వస్తువులు,కూరగాయలు కొనుగోలు చేస్తూ ఉంటారని వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో చల్లటి మంచినీరును ఏర్పాటు చేయడం జరిగిందని ఇది యువ సంకల్ప ఫౌండేషన్ ద్వారా ప్రతి సోమవారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ అన్న గారికి మా ఫౌండేషన్ వెన్నుముక లెక్క ఉండి ముందుండి నడిపిస్తున్నాడని తన అడుగుజాడలలో నడవడం చాలా సంతోషమని ఈ ఎండాకాలం అయిపోయే వరకు ప్రతి సోమవారం తన సహకారంతోనే ఈ చల్లటి మంచినీరును ఇక్కడికి వస్తున్న జనాలకు అందిస్తామని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి తుమ్మ వెంకటేశం, ఉపాధ్యక్షులు బొడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, ముఖ్య సలహాదారులు ఎలాగందుల మల్లేశం, బిజెపి నాయకులు, కందునూరి కుమార్, ఫౌండేషన్ సభ్యులు శెట్టి శ్రీనివాస్, రజక సంఘం నాయకులు నిట్టూరి మైసయ్య. తరిగొండ సతీష్, పూసాల రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ మహనీయుల జాతర
### ఏప్రిల్ 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జాతర



ఆమనగల్లు(నేటి శుభోదయ): కల్వకుర్తి బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న మహనీయుల జాతర గోడ పత్రికను అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ నూటికి 93 శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా మహనీయుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న రిజర్వేషన్ నియోజకవర్గాల్లో తప్ప,జనరల్ నియోజకవర్గాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం పెద్దగా లేదనీ విమర్శించారు.ఎంఎల్ఏ,ఎంపీ,ఎంఎల్సీ సీట్లతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి,దేశంలో ప్రధానమంత్రి పీఠంపై బహుజనులు కూర్చుంటేనే బహుజనులకు అవసరమైన చట్టాలు,కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో అవసరమైనన్ని నిధులు వస్తాయని పేర్కొన్నారు.అధికారం ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉన్నన్ని రోజులు బహుజనులు స్కీంల కోసమే వేచి చూడాలని అన్నారు.ఆధిపత్య వర్గాల నాయకులు ఏమో స్కాంలు చేస్తూ,అధికార మార్పిడి చేసుకుంటూ ఉంటారని దుయ్యబట్టారు.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఓట్లు మావి సీట్లు మీవా అన్న నినాదంతో బహుజనులు పాలకులు అయ్యారని అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పీ ఉద్యమిస్తుందని అన్నారు.మహనీయుల జాతర సభకు బిఎస్పీ ఎంపీ, నేషనల్ కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 26న జరిగే మహనీయుల జాతరకు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మరియు అగ్రకుల పేదలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు వర్కాల ధనుంజయ్,జిల్లా ఇంచార్జ్ పృధ్వీరాజ్,జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్,అంబేద్కర్ జాతర ఫౌండర్ సుధాకర్,అసెంబ్లీ ఇంచార్జ్ లు ఎట్టి ఆంజనేయులు, రమేష్, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ధన్నారం బాలు,ఉపాధ్యక్షులు ప్రవీణ్,కోశాధికారి గురిగిళ్ళ మహేష్.,నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్,ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్,కోశాధికారి భాస్కర్,కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జ్ నర్సింహ్మ ,పాల్గొన్నారు.

## నిర్దవెళ్ళిలో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్
### ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో



సోమవారం ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిర్దవెల్లి గ్రామ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద లేమామిడి, కాకునూరు , తొమ్మిదిరేకుల, లింగంధన గ్రామాల ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఎండి.మక్బూల్, జబ్బార్ ఖాన్, ఖలిక్ మౌలిసాబ్, హఫీజ్ ఖాన్, నసీరుద్దీన్, జహెద్, అజీజ్, ఇస్మాయిల్ ఖాన్, ఆర్మాన్,అహ్మద్ ఖాన్, పాషా, జబ్బార్, అమేర్ , ఖాజా, ఫైజన్, అజహర్, జాకీర్, సిరాజ్ , షాబుద్దీన్,మజహర్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ ,సింగల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య,నాయకులు మల్లయ్య, జంగయ్య, జైసింగ్, వెంకటేష్,జంగాచారి, శ్రీశైలం,ముత్యాలు,రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకి అడ్డుపడే జగన్మోహన్ రెడ్డి పక్కన నుంచోన్ని మాట్లాడటం కాదు



**(నేటి శుభోదయ):** 31 మార్చి ఉమ్మడి గుంటూరు జిల్లా : సుప్రీంకోర్టులో లాయర్ ని పెట్టమంటే వెనకాడిన జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేది.. జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ కోసం సజ్జల రామకృష్ణ ఆఫీసుతో ఎన్నిసార్లు వెళ్ళాము మాకు తెలుసు అదేవిధంగా నందిగామ సురేష్ గారిని చుట్టూ ఎన్నిసార్లు తిరిగామో మాకు తెలుసు. ఎన్ని మెట్లు ఎక్కేమో ఎన్ని మెట్లు దిగాము ఆ బాధ మాకే తెలుసు.. ఉద్యమంలో ఉంటా మోసం చేస్తూ. పక్కకు వెళ్లి రాళ్ళేస్తాం. మాకు చేతకాదు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాకు అటువంటి ఉద్యమం నేర్పలేదు . బట్ ఒకటి గుర్తుపెట్టుకోండి. మీ తాతలు మీ ముత్తాతలు ఇంకా ఎవరు ఎవరైనా సరే దిగివచ్చిన వర్గీకరణ అయితే ఆగే ప్రసక్తే లేదు.. మాదిగలని చంపి డోర్ డెలివరీ చేసిన. చరిత్ర గల మహానుభావుడు మరి ఎవరో కాదు జగన్మోహన్ రెడ్డి . మాదిగల్ని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి పక్కన నుంచొని మీరు వర్గీకరణ గురించి మాట్లాడే అర్హత కోల్పోయారు.. ఆడపిల్లలని కూడా చూడకుండా అరెస్టులు చేపించిన. చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది నందిగామ సురేష్ .. ఇప్పటికీ వాళ్లంతా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వాళ్లకా మాదిగ బిడ్డల కు.సాయం చేసేది.. మాదిగ

## పామూరు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ టిడిపి నాయకులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులు మెంటా నరసింహారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులపాటు కఠోర దీక్ష లు చేసి అల్లాను ప్రార్థించి అల్లా అనుగ్రహం పొందుతారని అన్నారు. మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు, దానధర్మాలకు రంజాన్ పండుగ ప్రత్యేకమని అన్నారు. రంజాన్ పండుగ ను ప్రతి ఒక్కరు ఆనందకర వాతావరణంలో కుటుంబ సభ్యుల తో కలిసి జరుపుకోవాలని ఆయన సూచించారు

## పామూరు మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ కన్వీనర్ గంగసాని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండల వైసీపీ కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులపాటు కఠోర దీక్ష లు చేసి అల్లాను ప్రార్థించి అల్లా అనుగ్రహం పొందుతారని అన్నారు. మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు, దానధర్మాలకు రంజాన్ పండుగ ప్రత్యేకమని అన్నారు. రంజాన్ పండుగ ను ప్రతి ఒక్కరు ఆనందకర వాతావరణంలో కుటుంబ సభ్యుల తో కలిసి జరుపుకోవాలని ఆయన సూచించారు

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**(నేటి శుభోదయ):** 31 మార్చి పలనాడు జిల్లా వినుకొండ : వినుకొండలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తిమ్మాయపాలెం రోడ్ లోని ఈద్గా మైదానంలో



సోమవారం నిర్వహించిన లిసామూహిక ప్రార్థనల్లో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి



ఆంజనేయులు పాల్గొన్నారు. రాష్ట్రలో ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. ప్రార్థనల అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారు ఆత్మీయ ఆలింగానాలతో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు నాయకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పామూరు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పందిటి హరీష్



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, కనిగిరి టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షులు పందితి హరీష్ .ఈ సందర్భంగా పందిటి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులపాటు కఠోర దీక్ష లు చేసి అల్లాను ప్రార్థించి అల్లా అనుగ్రహం పొందుతారని అన్నారు. మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు, దానధర్మాలకు రంజాన్ పండుగ ప్రత్యేకమని అన్నారు. రంజాన్ పండుగ ను ప్రతి ఒక్కరు ఆనందకర వాతావరణంలో కుటుంబ సభ్యుల తో కలిసి జరుపుకోవాలని ఆయన సూచించారు

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు




పులిచెర్ల, మార్చి 31,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలం లో సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండలంలోని కల్లూరు, మంగళంపేట, పులిచెర్ల, తురక పేట, గడ్డం వారి పల్లి, ఎల్లంకి వారి పల్లి,ఎర్రపాపిరెడ్డిగారి పల్లి, చిట్టారెడ్డిపేట లో ఈద్గా ల వద్ద ప్రార్థన చేశారు ఒకరికొకరు ఆ లింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాద్రి ఆణిముత్యం-యువ హీరో రోషన్ని అభినందించిన బుడగం శ్రీనివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మార్చ్ 31, (నేటి శుభోదయ),భద్రాచలం నివాసి రషీద్ తనయుడు హీరో రోషన్ చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి , తాజాగా హీరో నాని నిర్మించిన "కోర్టు" సినిమాలి ద్వారా హీరోగా అరంగ్రేటం,చేసి అతి చిన్న బడ్జెట్ చిత్రాన్ని హిట్గా మార్చి, అందరి మన్ననలను- అభినందనలు అందుకుంటున్న భద్రాచలం కు చెందిన



రోషన్ కి హైదరాబాద్ లోని తన ఆఫీసుకి ఆహ్వానించి చిరు సత్కారం మరియు అభినందనలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్..



### భద్రాచలం ప్రముఖుల ప్రోత్సాహం...:

రోషన్ ఎదుగుదలకి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు భద్రాచలం ప్రముఖుల అండదండలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది ఇందుకు కారణం భద్రాచలం పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్ హలీంఖాన్ వద్ద రోషన్ తండ్రి రషీద్ ఒక సాధారణ అకౌంటెంట్గా పని చేస్తూ తన కుమారుడి టాలెంట్ ని అతి చిన్న వయసులోనే గుర్తించి,భద్రాచలం టౌన్ లోని రాజేష్ తమ్మళ్ల డ్యాన్స్ మాస్టర్ వద్ద 4 సంవత్సరాల వయస్సు నుండే డాన్స్ లో మెలుకవలు నేర్పించారు.. రోషన్ ని ఉన్నత స్టేజ్ లో చూడాలనే ఆశయం తో రషీద్ ఎంతో కష్టపడ్డాడు అందుకోసం అనేక రకాలుగా హలీం ఖాన్ దోహదపడ్డాడు అని స్థానికులు తెలుపుతున్నారు..

### బుడగం శ్రీనివాస్ ప్రత్యేక సత్కారం..:

భద్రాచలం నివాసి రోషన్ హీరోగా తెరకెక్కిన కోర్టు సినిమా పెద్ద హిట్ సాధించడంతో బుడగం శ్రీనివాస్ హీరో మరియు తన తండ్రిని హైదరాబాదులో ఉన్న తన ఆఫీసుకి ఆహ్వానించి భద్రాచలం వాసులు ఇటువంటి సక్సెస్ సాధించటం గర్వకారణం మరియు అభినందించదగ్గ విషయంగా పరిగణిస్తూ అందుకు ప్రోత్సాహంగా కేక్ కట్ చేసి చిరు సత్కారం చేసి హీరో రోషన్ని మరియు తండ్రి రషీద్ ని బుడగం శ్రీనివాస్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..బుడగం శ్రీనివాస్ గతంలోనే తనకు కళారంగం పట్ల ఉన్న మక్కుతో కళాకారులను ప్రోత్సహించాలని తత్వంతో ప్రస్తుతం టీవీ మరియు చలనచిత్ర రంగంలో టాప్ పొజిషన్లో యాంకర్ గా ఉన్న సుమాని మరియు క్యారెక్టర్ ఆర్టిస్టు హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి ని ప్రొడ్యూసర్ గా సంకెళ్లు అనే టీవీ సీరియల్ ద్వారా ఇంట్రడ్యూస్ చేసిన వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే..

# డైరీ ఫార్మ్ ప్రారంభించిన

## ఎకనామిక్ టైమ్స్ ప్రకాశం జిల్లా కన్వినర్ రాచూరి ఏలియా




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు మండలం దూబాగుంట గ్రామానికి చెందిన బక్క రవీంద్ర ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం పథకం లో భాగంగా కెనరా




బ్యాంకు వారి ఆర్థిక సహకారం తొ పది లక్షల విలువ గల డైరీ( గేదెలు) యూనిట్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలు సద్వినియోగం చేసుకొని ఇతరులకు కూడా ఉపాధి ఇచ్చే విధంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. స్థానిక గ్రామస్తులు దళిత నాయకులు సూరిపోగు మాల్యాద్రి మాట్లాడుతూ రవి లాగా ఇతరులు కూడా సొంత వ్యాపారం ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఉద్యోగం చేస్తూనే యువత కి తన శక్తిమేర ఉన్న అవకాశాలు తెలియజేస్తూ అందరికి సహకారం అందిస్తున్న రాచూరి ఏలియా ని వీరు అభినందించారు. ఈ కార్యక్రమం లో స్థానికులు యువత మహిళలు పాల్గొన్నారు

## రంజాన్ పర్వదినాన ఆళ్లపాడు గ్రామంలో విషాదఛాయలు

### చెరువులో పడిన తండ్రి యూసఫ్ ఖాన్ ను కాపాడపోయి కొడుకు కరీముల్లా ఖాన్ కూడా మృతి



రాథోడ్ (నేటి శుభోదయ)బోనకల్ , మార్చి 31 :- ప్రమాదవశాస్తు చెరువులో పడి తండ్రి కొడుకులు చనిపోయిన సంఘటన బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.



కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం... యూసఫ్ ఖాన్ (70) మతిస్థిమితం బాగా లేక అప్పుడప్పుడు అలాగే చెరువులో వెళతాడని, అది చూసిన కొడుకు కాపాడుతూ ఉండేవాడని తెలిపారు. ఎప్పటిలాగానే ఇవాళ కూడా అలాగే చెరువులోకి దిగాడని దీనితో దీనితో వెంటనే యూసఫ్ ఖాన్ కొడుకు కరిముల్లా ఖాన్ (45) చూసి వెంటనే తండ్రిని కాపాడడానికి చెరువులోకి దూకాడు. దీంతో కొడుకు కరీముల్లా ఖాన్ కి కూడా ఈత రాకపోవడంతో లోతులోకి వెళ్లిన తండ్రి కోసం కొడుకు కూడా లోతులోకి వెళ్లడంతో తండ్రి కొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామస్తులు కాపాడటానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగ రోజు వారి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. రంజాన్ పండుగ రోజు ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు చనిపోవడం ఆ కుటుంబ విషాద చాయల్లో మునిగింది. రంజాన్ పండుగ వేళ ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు మృతి చెందడంతో ఆళ్ల పాడు గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. గ్రామానికి ఆనుకొని ఉన్న ఊర చెరువు ఎప్పటికీ ప్రమాదమేనంటూ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మృతదేహాలను బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు సందర్శించారు. పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

### సామూహిక ప్రార్థనలు జరుపుకున్న ముస్లిం సోదరులు



రాథోడ్ డ్ (నేటి శుభోదయ) బోనకల్, మార్చి 31 :- ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని బోనకల్ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు



ఘనంగా జరుపుకున్నారు.30 రోజుల కఠిన ఉపవాస దీక్షలు అనంతరం నెలవంక దర్శనంతో సోమవారం



ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకున్నారు. పండగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులందరూ ఈద్గాల వద్ద సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మత గురువు లు ఇచ్చే సందేశాన్ని శ్రద్ధతో ఆలకించారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వారి బంధుమిత్రులను ఇళ్ళకు పిలిచి ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్ ను ఇచ్చి వారి ఆనందాన్ని వ్యక్తం చేసారు.

## టిడిపి నేత కుంచే తాతాజీ తల్లి మంగయ్యమ్మ దశదినకర్మ లో పాల్గొన్న టిడిపి నేతలు



కాకినాడ జిల్లా కిర్లంపూడి మార్చి 31 (నేటి శుభోదయ): జగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచె తాతాజీ మాతృమూర్తి మంగయమ్మ దశదినకర్మలో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, సీనియర్ టిడిపి నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ తదితరులు మంగయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుమారులు తాతాజీ, శ్రీనివాస్ కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ కర్రీ లక్ష్మీనారాయణ, బాలుకుల సుబ్బారావు, ఫిషర్మెన్ సొసైటీ చైర్మన్ ముర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మల్లె బోయిన బాల బ్రహ్మయ్య (టిడిపి నాయకులు తిరగలదిన్నె)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపురం లో ఈనెల రెండవ తేదీన జరుగు రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, కనిగిరి నియోజకవర్గం అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పామూరు మండలం తిరగలదిన్నె సీనియర్ టిడిపి నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కనిగిరి నియోజకవర్గం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయల సిమెంట్ రోడ్లు పనులు, సి ఎస్ పురం మండలంలో భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్, దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి పై నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభినందనలు తెలుపుతున్నారని ఆయన అన్నారు

## ప్రజా ప్రభుత్వం ఇదేనా...?

### హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యక్రాంతం. కార్పోరేట్ లకు భూములు కట్టబెట్టడానికి ప్రభుత్వ ప్రయత్నం.




ఇబ్రహీంపట్నం మార్చి 31 (నేటి శుభోదయ): ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ ..మాట్లాడుతూ..హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయటానికి ప్రభుత్వం పూనుకున్నది. విద్యార్థులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థులు పనిచేస్తున్న జెసిబి, బుల్డోజర్లను అడ్డుకుంటే విద్యార్థులపై అత్యంత క్రూరంగా ఈడ్చుకుంటూ అరెస్ట్ చేసిన తేరు దుర్మార్గం. పోలీసుల నిర్బంధంలో యూనివర్సిటీ విద్యార్థులు ఉన్న పరిస్తితి ఉన్నది. రంగారెడ్డి జిల్లాలో ఉన్న యూనివర్సిటీ భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్ను పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం. ఏర్పడిన 3నెలల్లోనే రాజేంద్రనగర్ లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారు. ఇప్పుడు రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి లో ఉన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని లాక్కొని వేలం వేస్తూ యూనివర్సిటీ భూమి కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నం చేస్తుంది . రాష్ట్రంలో ప్రభుత్వ భూమి ఎక్కడ లేదన్నట్టుగా విశ్వ విద్యాలయాలకు కేటాయించిన భూములను లాక్కుంటుంది.ప్రభుత్వ భూములను లాక్కుంటుంది. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములు అత్యంత విలువైనవి వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది. రేవంత్ రెడ్డి కి దమ్ము ఉంటే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో ఉన్న రామోజీ సిటీ యాజమాన్యం 370 ఎకరాల భూమి కాజేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఆ భూమిని కాపాడండి. అలాంటి దోచుకునే వారిని ఏమి చేయాలని ప్రభుత్వం, రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని నిరసనలు చేస్తే విద్యార్థులనీ చూడకుండా ఈడ్చుకెళ్తు. అరెస్టులు చేయడమేనా ప్రజా ప్రభుత్వం అంటే. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను కాపాడుతున్నాం అని జబ్బులు చర్చుకునే ప్రభుత్వం ఈ భూమి ఎందుకు వేలం వేస్తుందో అని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం తీరు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలనీ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలనీ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శ్రీకాంత్ జిల్లా కమిటీ సభ్యులు వంశీ పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ యాదాల కు, చల్లా సుబ్బారావు కు స్వీట్స్ తినిపించిన ముస్లిం మైనారిటీ అధ్యక్షులు నాయబ్ రసూల్ (ఎం 80)




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): రంజాన్ పండుగ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ కు, వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సుబ్బారావు కు స్వీట్స్ తినిపించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు షేక్ నాయబ్ రసూల్ (జమీల). ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## భారతదేశం సర్వమత సమ్మేళనం కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు బాబాకు రంజాన్ పర్వదినాన శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణానికి చెందిన కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబాకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ఆమనగల్లు లో బాబా స్వగృహానికి చేరుకొని కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను,బాలాజీసింగ్ ను మర్యాదపూర్వకంగా సత్కరించిన అనంతరం బాబా కుటుంబీకులు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ధనంజయ,ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, కృష్ణా నాయక్,ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫరీద్.,సలీం,శివలింగం,మాజీ సర్పంచ్ సత్యం,డేవిడ్,సురేష్,సాదిక్,సత్తార్,అజీజ్, అంబులెన్స్ శీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్ లో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్‌బి

ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మార్చ్ 31 (నేటి శుభోదయ): మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ లో సోమవారం నాడు ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సురంగల్ లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.. ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసరాలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి సోదరుడికి ఈద్ ముబారక్ తెలియజేశారు అందరూ బాగుండాలని వారు కోరుకున్నారు ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో యండి ముయిల్సప్ సురంగల్ మైనార్టీ ఎండి.మహిబ్ భాయ్, ఎండి అమీర్ భాయ్, ఎండి పాషా,ఎండి ఇబ్రహీం, ఎండి అల్లి పాషా, ఎండి పక్కూర్, యండి జాంగిర్, మాజీ వార్డ్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, ఎండి షఫీ, ఎండి సద్దాం, కాజా పాషా,ఎండి ఖదీర్, ఎండి ఇక్బాల్,యండి అసరా అషు, ఎండి హైమత్, ఎండి ఆదిల్ అతిక్, లతీఫ్, ఆరిఫ్, యండి అదిల్, యండి అతిప్, తదితరులు పాల్గొన్నారు, పాల్గొన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

షేక్ షంషూర్ (సీనియర్ టిడిపి నాయకులు పామూరు)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపురం లో ఈనెల రెండవ తేదీన జరుగు రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, కనిగిరి నియోజకవర్గం అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పామూరు సీనియర్ టిడిపి నాయకులు షేక్ షంషూర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కనిగిరి నియోజకవర్గం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయల సిమెంట్ రోడ్లు పనులు, సి ఎస్ పురం మండలంలో భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్, దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి పై నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభినందనలు తెలుపుతున్నారని ఆయన అన్నారు

## ఘనంగా 25 వ వివాహ వార్షికోత్సవ వేడుక

బిజెపి జిల్లా సినియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి

కన్నుల పండుగగా జరిగిన వేడుక

చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్, మార్చి 31(నేటి శుభోదయ): మొయి నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ మున్సిపల్‌లోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం చిలుకూరు మున్సిపాలిటీకి చెందిన బిజెపి సీనియర్ జిల్లా నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దంపతులు తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి పాల్గొని దంపతులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలిపారు ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల నాయకులు, పెద్దలు మరియు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత శోభాయమానం చేశారు. వేడుకలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోగా, అతిథులు శాలువా, బొక్కెలు అందజేసి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి, గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దంపతులు అనేక సంవత్సరాలు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.



## ఆఫ్ లైన్ లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం

రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మార్చి -31( నేటిశుభోదయ తెలుగు దినపత్రిక): ఆఫ్ లైన్ లో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారి ప్రత్యేకంగా నియమించాలని డిప్యూటీ సీఎం సీఎస్ కు సూచించారు. ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనార్టీ దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... 2018 లో ఎస్సి, ఎస్టి కార్పోరేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్న కొందరికి యూనిట్ మంజూరైనప్పటికి సబ్సిడి విడుదల కాలేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని సబ్సిడీ మంజూరు కాని దరఖాస్తులను తిరస్కరించి వారు నేడు మరో సారి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం




కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవము

పంచాయతీరాజ్ నందు 41 సంవత్సరాలుగా విధులు. వేల్పుల సత్యనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతి రాజ్ సబ్ డివిజన్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చ్ 31, (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పంచాయతీ రాజ్ నందు గత 41 సంవత్సరాలుగా విధులు



నిర్వహించి ఎంతో పేరు ప్రఖ్యాతి తెచ్చుకొని సోమవారం మార్చి 31న పదవి విరమణ పొందిన వేల్పుల సత్యనారాయణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా రుద్రంపూర్ ఆర్ సి ఓ క్లబ్ లో ఘనంగా ఉద్యోగ విరమణ వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు శాలువాలతో డి ఈ సత్యనారాయణ వారి సతీమణి అనురాధల ను సన్మానించి పూలమాల లో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వారు చేసిన అభివృద్ధి పనుల కొరకు వివరిస్తూ వారిని అభినందించడం జరిగింది.మృదు స్వభావి, వివాద రహితుడు, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ ప్రస్థానము ప్రారంభించి వివిధ హోదాలలో 41 సంవత్సరములు సేవలందించినారుడిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న శ్రీ వేల్పుల సత్యనారాయణ నిత్యం కార్యశీలుడై, కృషీవలుడై, నిత్య సాధకుడై, ఎన్నెన్నో అనుభవాల మేళవింపు తో, ధైర్యం, ఆత్మ స్థైర్యమే బలంగా, విరామమెరుగని సారధై. విజయాలకు మూల సారధివై. వృత్తికి న్యాయం చేస్తూ. వివేకంతో మంచితనంతో ఆత్మవిశ్వాసమే మీ శ్వాసగా పయనించే ఓ విహారి. సమయానికి సంస్కారం నేర్పిన సాహసివై, ఉత్సాహానికి ఊపిరివై, స్నేహానికి స్ఫూర్తిప్రధాతవై. వృత్తికే వన్నె తెచ్చిన అందరివాడివై ఆత్మబంధువుగా నిలిచారు. వారు జననం .ఖమ్మం జిల్లా కల్లూరు మం? వెన్నెవెల్లి గ్రామం పుణ్య దంపతులైన వేల్పుల వెంకటేశ్వర్లు (లేటు), శ్రీమతి సావిత్రమ్మ (లేటు).ఐదవ కుమారునిగా (08 మార్చ్1964) వేల్పుల సత్యనారాయణ జన్మించారు. అన్నయ్యలు, అక్కల తో వారి ఇంట ఆనందాల హరివిల్లు. బాల్యం ఎంతో అమూల్యమైనది మధురమైనది అటువంటి బాల్య విద్యను వెన్నవెల్లి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు, ఎనిమిది నుండి పదవ తరగతి వరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజి బెల్లంపల్లి లో, డిప్లమా సివిల్ ఇంజనీర్ ఎ.ఎన్.జె.పి. రామంతపుర హైదరాబాదు లో విద్యాభ్యాసం కొనసాగించారు.1984 సం.లో పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు నందు వర్క్ ఇన్స్పెక్టర్ గా జాయిన్ అయ్యి అంచెలంచలుగా ఎదిగి 2025 సం? లో డివిజన్ ఇంజనీయర్ గా పదవీ విరమణ పొందుతున్నారు. మమతానురాగాల తెరచాపగా ఆప్యాయతలు ఆడంబరంగా పుట్టింట అల్లారు ముద్దుగా పెరిగిన అనురాధ (ప.గోదావరి జిల్లా, బొర్రంపాలెం గ్రా: వాస్తవ్యులు (లేటు) అనప శ్రీరాంమూర్తి, పార్వతమ్మ (లేటు) దంపతుల ద్వితీయ కుమార్తె). ఆదర్శభావాల సంపన్నుడు అనుబంధాల కోవిధుడు అయిన వేల్పుల సత్యనారాయణ తో 1990 లో వివాహం జరిగింది అన్యోన్యమైన వారి సహజీవన యాత్రకుతీపి గుర్తులుగా ముత్యాల లాంటి ఇద్దరు సంతానం ఒక అబ్బాయి, ఒక అమ్మాయి.కుమారుడు వేల్పుల జోషిరామ్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ యు.ఎస్.ఏ.శ్రీమతి డాక్టర్ సాయి సాహితి కూతురు శ్రీమతి డాక్టర్ చార్మిళ, అల్లుడు సతీష్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ యు.ఎస్.ఏ సత్యనారాయణ విద్యార్థి దశలోనే మంచి సేవా భావం గలవారు. జన్మించిన వెన్నవెల్లి గ్రామంలో రామాలయం అమ్మవారి దేవాలయం గుడి నిర్మాణాలకు డబ్బు వెచ్చించి గొప్ప అభివృద్ధిని చాటు కున్నారు. ఆయన ప్రాథమిక విద్యాను అభ్యసించిన మొట్ట మొదటి వెన్నవెల్లి విద్యాలయానికి చుట్టూ ప్రహరి గోడ నిర్మించడమే కాకుండా మెయిన్ రోడ్ నుండి గుడి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. కరోనా కష్టకాలంలో ఎంతో మంది బాధితులకు రోజు వారి ఆహార పదార్థాలు అందజేసి ఎన్నో కుటుంబాలను ఆదుకున్నారు. అయనది మర్మం తెలియని హృదయం వెన్నెలాంటి వెన్నెవెల్లి మనసున్న మనిషి. అధికారుల, ఉద్యోగుల ఆదరాభిమానాలు పొంది కీర్తిని ఇనుమడింప చేశారు. పంచాయితి రాజ్ డిపార్టుమెంట్ నందు 41 సం? లు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ది: 31 మార్చ్ 2025 న పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## యువత రాజీవ్ ,యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఏప్రిల్ 5 లోపు యువత దరఖాస్తు చేసుకోవాలి

సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మార్చ్ 31(**నేటి శుభోదయ):** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్కెపల్లి కావాలి రమేష్ ముదిరాజ్, తెలిపారు. సోమవారం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈ బీ సీ/ఈ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కల్పిస్తున్నట్లు రమేష్ ముదిరాజ్ తెలిపారు, అరులైన అభ్యర్థులు 2025 ఏప్రిల్ 5 లోపు మీ సేవ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబంలో ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు, ఒంటరి మహిళలు ,వితంతువులు, వికలాంగులకు, ఈ పథకం, అమలులో ప్రత్యేకత ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, అన్నారు, దరఖాస్తూదారులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్ట పాస్ పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తూదారునికి, మొబైల్ నెంబర్ వంటి అవసరమైన ధువపత్రాలు ఉండాలని రమేష్ ముదిరాజ్ సూచించారు, స్వయం ఉపాధికి ప్రభుత్వం రాయితీలో పాటు బ్యాంక్ రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు, యూనిట్ ధర రూ.50000/-లోపు ఉంటే 100% రాయితీ,50001-రూ 1,00,000 వరకు 90 % రాయితీ,10% బ్యాంకు రుణం రూ.1,00,000 రూ 2,00,000 వరకు 80% రాయితీ, 20% బ్యాంకు రుణం రూ 2,00,000 - రూ 4,00,000 వరకు 70%రాయితీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు, మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రైతు అందుబాటులో ఉంటుందని తెలిపారు, యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్కెపల్లి కావలి రమేష్ ముదిరాజ్ తెలిపారు,

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



పులిచెర్ల, మార్చి 31,(నేటి శుభోదయ):- ముస్లిం ఐక్యవేదిక పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో సదుం లో వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అందరూ ఏకమై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సదుం గ్రామంలోని మత పెద్దలు మరియు మసీదు ముతువల్లీలు ప్రజలు ఏకమై ముక్తకంఠంతంగా సవరణ బిల్లును వ్యతిరేకించారు ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక పుంగనూరు నియోజకవర్గ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ జాకీర్ హుస్సేన్ మసీదు పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన యారవ



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో రంజాన్ పండుగ వేడుకలు పట్టణ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ వేడుకల లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. స్థానిక ముస్లిం నాయకులు యారవ శ్రీనివాసులను ఘనంగా సన్మానించి స్వీట్స్ అందజేశారు



## పండుగ వేళల్లోనూ కొనసాగుతున్న రిజిస్ట్రేషన్లు



పులిచెర్ల, మార్చి 31,(నేటి శుభోదయ):-రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్షిక ముగింపు కారణంగా ప్రజల సౌకర్యార్థం పండుగ వేళల్లోనూ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పుంగనూరు సబ్ రిజిస్ట్రార్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2024 -25 వార్షికోత్సవం ముగింపు సందర్భంగా మార్చి 30,31 పండుగ సెలవు దినాలను పని దినములు గ ప్రకటించడం తో పట్టణం లో క్రయ విక్రయలు,రిజిస్టేషన్ లు 8 ఇతరత్ర రిజిస్టేటేషన్లు 21కాగా ప్రభుత్వానికి ఒక్క రోజులో మొత్తం మూడు లక్షల రూపాయల పై చిలుకు ఆదాయం సమకూరిందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మూసపేట దివిజన్ మాజీ అధ్యక్షులు చున్ను పాష గారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎర్ర యాకన్నా, అధ్యక్షులు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్



సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** కూకట్పల్లి మార్చి 31,2025.: రంజాన్ పండుగ హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక అని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్ను భాష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు యాకన్న తోపాటు జర్నలిస్టులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లిం సోదరీ సోదరులు అత్యంత పవిత్రంగా చేసుకునే పండుగ, హిందువులు ముస్లింలు ఐక్యతగా కలిసిమెలిసి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలహాదారులు కిషోర్ చారి, కోశాధికారి పుట్టి నాగేష్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు హేమంత్ సాగర్, ప్రభాకర్ రెడ్డి, వినీల్ గౌడ్, కరుణ కుమార్, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

### జామీయా మజీద్‌లో రంజాన్ వేడుకలు

### ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మార్చ్ 31 **(నేటి శుభోదయ):** మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో సోమవారం నాడు ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" తెలియజేశారు. ఈ సందర్భంగా, ముస్లిం పెద్దలు మైనార్టీ కోఆప్షన్ మెంబర్ మక్బూల్ , మైమూద్, ఖదీర్, మాట్లాడుతూ,రంజాన్ అంటే పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసరాలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి సోదరుడికి ఈద్ ముబారక్ తెలియజేశారు అందరూ బాగుండాలని మత సామరస్యాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ పరస్పర ప్రేమ, సౌహార్దంతో మెలగాలని, సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వేడుకల్లో స్థానిక , ముస్లిం పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, , స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా మసీదు పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, వెలుగుల కాంతులతో అలరించారు. ఈ కార్యక్రమంలో మైబూబ్, అహ్మద్ , జలీల్, నియాజుద్దీన్ , అజీముద్దీన్,పిల్లలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## ముస్లిం సోదరులకు ఈద్-ముబారక్ తెలియజేసిన

### మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



ముత్తారం మండల ప్రతినిధి:**(నేటి శుభోదయ):** ముత్తారం మండలంలోని అడివిశ్రీరాంపూర్ గ్రామంలో సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని ముత్తారం మండలం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ ఈద్-ముబారక్ తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...ముస్లిం సోదరులందరూ నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు.మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆత్మీయ సమ్మేళనం



ముత్తారం మండల ప్రతినిధి:**(నేటి శుభోదయ):** ముత్తారం మండల కేంద్రంలో సోమవారం బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.పార్టీ స్థితిగతి, ప్రతిష్ట గురించి కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస్,సీనియర్ నాయకులు బిరుదు గట్టయ్య,పేయ్యల కుమార్,కొమురయ్య,గోపాల్ రావు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం



ఇబ్రహీంపట్నం మార్చి 31 (నేటి శుభోదయ): జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవాకేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలోమాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారీ,రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 92 వేల 492 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల, మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి ,ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు.

అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందుటకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పని చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరించడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని, ఇది వరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తుల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతోపాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,డి.ఆర్.డి.ఏ పిడి శ్రీలత, బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు కేశురాం, సంధ్యా రాణి, పద్మావతి, రాజేశ్వరి దేవి, నవీన్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన యువకులు దరఖాస్తులు ఆహ్వానం

### రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మార్చ్ 31, (నేటి శుభోదయ): ,రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల



నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025




లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా ఎంపీడీవో అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగ.

నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** నిజామాబాద్ జిల్లాలో ఈద్-ఉల్-ఫితర్ పండుగను భక్తి శ్రద్ధలతో, ముస్లింలు ఉత్సాహంగా జరుపుకోవడంతో జిల్లా వ్యాప్తంగా రంజాన్ శోభ సంతరించుకుంది. 30 రోజుల కఠోర ఉపవాస దీక్షల అనంతరం, ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనంతో ముస్లిం మత పెద్దలు సోమవారం ఈద్ పండుగను జరుపుకోవాలని ప్రకటించారు. జిల్లా కేంద్రం ఖిల్లా, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, కామారెడ్డి, నందిపేట్ వంటి ప్రాంతాల్లోని ఈద్గాలలో ఉదయం 7:00 గంటల నుండి 10:00 గంటల వరకు సామూహిక నమాజులు నిర్వహించబడ్డాయి. ముస్లిం సోదరులు తెల్లవారుజాము నుంచే ఈద్గా ప్రాంగణాలకు చేరుకుని, నమాజుకు ముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రత్యేక దువాలు చేశారు. ఈద్ పండుగను పురస్కరించుకుని, ఈద్గా కమిటీలు, మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రార్థనలకు హాజరయ్యే నామాజీలకు సౌకర్యంగా ఉండేందుకు శుభ్రత, తాగునీరు వంటి సౌకర్యాలు సమకూర్చారు. అలాగే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, పండుగ శాంతియుతంగా జరగడానికి చర్యలు తీసుకున్నారు.

### బాన్సువాడలో ఘనంగా పండుగ వేడుకలు...

బాన్సువాడ పట్టణంలో ఈద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు మరియు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ (రంజాన్ పండుగ శు



భాకాంక్షలు) తెలిపారు. బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక

# జిల్లా వ్యాప్తంగా రంజాన్ శోభా



ప్రార్థనల అనంతరం, ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని



పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### నందిపేటలో ....

నందిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఫేస్ ఇమామ్ (హఫీజేఖురాన్) ఆధ్వర్యంలో ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. నందిపేట్, డొంకేశ్వర్ మండల కేంద్రంతో పాటు ఖుదవందపూర్, అయిలపూర్ తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రత్యేక దువాలు చేసుకున్న ముస్లిం సోదరులు, ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

### మత సామరస్యానికి నిదర్శనం...

రంజాన్ పండగ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఈద్గాహలకు చేరుకుని ముస్లింలతో కలిసి సామూహిక నమాజ్ ఆచరించిన అనంతరం ముస్లింలతో ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో గల గంగా-జమునా తహజీబ్‌ను ప్రతిబింబించేలా భిన్న మతాల ప్రజలు కలసి ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఐక్యంగా నమాజు చేసి, భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. ఇతర మతస్తులు కూడా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి మత సామరస్యాన్ని చాటారు.

### మండల నాయకుల శుభాకాంక్షలు

నందిపేట్ మండలంలో పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, వుళ్ళి సుధాకర్ గౌడ్ ఈద్గాహ వద్ద ముస్లిం సోదరులతో కలిసి ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండగ ప్రత్యేక ప్రార్థన సందర్భంగా ఈద్గాల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు.



# రంజాన్ వేడుకలో శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి(నేటి శుభోదయ): పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,మరియు బీ.ఆర్.ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు సజ్జుపాషా,మరియు అమనగల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ కలీల్ ఆహ్వానం మేరకు వారి అతిథ్యాని స్వీకరించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్,రాంపూర్ ఆలయ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,గులాం హుసైన్,రవూఫ్,పాషా, చిల్కంశేఖర్ ,రవి చారి,పాండు,రవి,వెంకటేష్, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు...




# వెల్జాల్ లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

## ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు



తలకొండపల్లి(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయిద్, మస్జిద్ ఇమామ్ ఇంతియాజ్ మౌలానా, కరీం షా ఖాద్రి,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజి బుర్ రహ్మాన్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ పెద్దలు ఎండి సమద్, బాబర్, రజాఖ ఆలీ, ఎం.డి ఖయ్యూం, సదక్ ఆలీ, నయుం, యూసుఫ్, హయ్యూం, ఆరిఫ్, గులాం హుస్సేన్, రషీద్, ఖయ్యూం, అహ్మద్, రఫిక్, ఇమ్రాన్, ఆలిం బాబా, జాఫర్, మోహిన్, సలీం, ఖలీమ్,రహీం, సందాని, గౌస్, మైను, రిజ్వాన్, జాఫర్ అలీ, జావిద్,తాలిబ్,సమీ,బారి, ముజీబ్ , ఆఫ్తాబ్, సోహెల్, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్




యాచారం, మార్చి 31 ( నేటి శుభోదయ) : ఈ కార్యక్రమంలో క్రీడల్లో గెలుపోటములు సహజమని నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో నంది వనపర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. సందర్భంగా టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 30,000, రెండో బహుమతి 20,000, మూడో బహుమతి 10,000 రూపాయలను విజేతలకు అందజేశారు. తన తల్లి వర్త్యావత్ రుప్లి బాయ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. యువకులు క్రీడల్లో బాగా రాణించి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపిక కావాలనేదే తన ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాకారులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన ఉగాది సంబరాలు

## మేనేజింగ్ డైరెక్టర్ రాధేయ్ దగ్గుమల్ల




సికింద్రాబాద్ జిల్లా(నేటి శుభోదయ): రాది దగ్గు మల్ల గ్రూప్ ఉగాది పర్వదినాన్ని రాగ విల్లా కస్టమర్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన శుభకార్యక్రమంతో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుక రాగ సైట్,



కొల్లూరులో జరగగా, ఆనందం, ఐక్యత మరియు సాంప్రదాయ సంపదతో కళకళ లాడింది. ఈ సందర్భంగా



రాధేయ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రాధేయ్ దగ్గుమల్ల మాట్లాడుతూ, రాగ విల్లా సముదాయంతో కలిసి ఉగాది వేడుకను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. "ఉగాది అనేది కొత్త ప్రారంభాలు, ఆశాభావానికి ప్రతీక. రాధేయ్ గ్రూప్‌గా మేము మన సంప్రదాయాలను గౌరవిస్తూ, ఐక్యతను మరియు అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాము. ఈ ప్రత్యేక వేడుకలో భాగస్వామ్యులైన రాగ విల్లా కస్టమర్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు." గృహ యజమానులు మరియు అతిథులు వివిధ వినోదాత్మక కార్యక్రమాలలో పాల్గొని, సంప్రదాయ భోజనాలను ఆస్వాదించారు. ఉత్సాహభరితమైన వాతావరణం ఈ వేడుకను మరింత మధురంగా మార్చింది. ఈ సందర్భంగా రాధేయ్ గ్రూప్ తన సాంస్కృతిక విలువలను, కస్టమర్ అనుబంధాన్ని మరియు సంస్థ మహత్యాన్ని నిలబెట్టుకోవడంలో తమ కట్టుబాటును మళ్లీ నిరూపించుకుంది. రాధేయ్ గ్రూప్ తన కమ్యూనిటీ, సంస్కృతి మరియు కార్పొరేట్ ప్రాముఖ్యతను మరింత బలపరుస్తూ, ప్రతి వేడుక ద్వారా కస్టమర్లతో మద్దతును, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తూనే ఉంది. ఈ ఉగాది వేడుక సంస్థ ఐక్యతను, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది.

# రష్యా, ఫ్రాన్స్, జర్మనీ బెస్ట్

## భారత విద్యార్థుల్లో నయా ట్రెండ్
## తక్కువ ట్యూషన్ ఫీజులు, సరళతర వీసా నిబంధనలు
## నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్స్, చక్కటి కెరీర్ అవకాశాలు
## అమెరికా, బ్రిటన్, కెనడాలలో తడిసిమోపెడవుతున్న జీవన వ్యయం
## దీనికి తోడు ఉద్యోగ అనిశ్చితి
## దీనితో ఆ దేశాలకు తగ్గుతున్న దేశ యువత



ఐదు దశాబ్దాలుగా భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే ఇటీవల యువత ధోరణి మారుతోంది. ఇప్పుడు వారి దృష్టి రష్యా, ఫ్రాన్స్, జర్మనీ అలాగే న్యూజిలాండ్ వంటి దేశాలకు మళ్లుతోంది. తమ చక్కటి భవిష్యత్ కోసం ఈ దేశాలను ఎంపిక చేసుకుంటున్నవారి సంఖ్య పెరుగుతోంది. వీసా విధానాలు, వ్యయాలు, ఉద్యోగ అవకాశాలు వంటివి ఇందుకు కారణం. భారతీయ విద్యార్థులు కొత్త విదేశీ విద్యా గమ్యస్థానాలను ఎందుకు ఎంచుకుంటున్నారు... ఈ దేశాలు అందించే ప్రయోజనాలు ఏమిటి అన్న విషయాలు ఆసక్తి కలిగిస్తున్నాయి.

### యూఎస్,యూకేల్లో కఠిన విధానాలు

అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఇప్పుడు విద్యార్థుల ఆకర్షణ క్రమంగా కోల్పోతుండడానికి ఆయా దేశాలు అనుసరిస్తున్న కఠిన వీసా విధానాలు, అధిక ఫీజులు, విద్యను అభ్యసించిన తర్వాత ఉపాధి అవకాశాలు పరిమితం కావడం వంటి పలు అంశాలు కారణంగా ఉన్నాయి. అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ రెండవ సారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ దేశంలో విద్య, ఉపాధి అవకాశాలు పొందుదామనుకున్నవారి సంఖ్య గణనీయంగా పడిపోతున్న విషయం జగద్విదితమే. ఇక కెనడాకు విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్లు తగ్గడానికి దౌత్యపరమైన ఉద్రిక్తతలు ప్రధాన కారణం.

### ఇప్పటికీ అగ్ర దేశాలే.. కానీ..

అయితే రష్యా, జర్మనీ, ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి దేశాలు బలమైన ప్రత్యామ్నాయాలుగా ఎదుగుతున్నాయి తప్ప కెనడా, అమెరికా, బ్రిటన్‌లను అవి అధిగమించేశాయని భావించడం సరికాదు. గత మూడు సంవత్సరాల్లో (2022%-%2024) భారీ సంఖ్యలో భారతీయ విద్యార్థులు విదేశాలలో చదివేందుకు ఎంపిక చేసుకున్న దేశాల జాబితాలో అగ్ర స్థానంలో కెనడా, అమెరికా, బ్రిటన్‌లున్నాయి. అయితే ఈ దేశాలకు వెళ్లే భారతీయుల సంఖ్యలో భారీ తగ్గదల కనిపిస్తోంది. ఇదే సమయంలో రష్యా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే వారి సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి.

### రష్యా, జర్మనీ, ఫ్రాన్స్ ఎందుకు?

రష్యా: రష్యా విశ్వవిద్యాలయాలు పాశ్చాత్య దేశాలతో పోల్చితే తక్కువ ట్యూషన్ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. ముఖ్యంగా వైద్య విద్య విషయంలో రష్యా తన ప్రత్యేకతను చాటుతోంది. అమెరికా, బ్రిటన్‌లలో పోల్చితే రష్యాలో ప్రవేశ ప్రక్రియ సైతం సరళంగా ఉంటోంది. అలాగే ప్రవేశ పరీక్షల సంఖ్య కూడా తక్కువ. ఇక ఆయా దేశాలతో పోల్చితే రష్యాలో జీవన వ్యయాలూ చాలా తక్కువగా ఉంటున్నాయి.

జర్మనీ: ఉచిత లేదా తక్కువ ఖర్చుతో విద్యావకాశాలు జర్మనీ ప్రత్యేకత. దీనితోపాటు జర్మనీ సమృద్ధిగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. 4.92 ట్రిలియన్ డాలర్లతో దేశం ప్రపంచంలో అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అంతర్జాతీయ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది. జర్మన్ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా విద్యా ప్రమాణాలకు ప్రసిద్ధి.

ఫ్రాన్స్: అమెరికా, బ్రిటన్‌లతో పోల్చితే ఫ్రాన్స్ తక్కువ ఖర్చుతో విద్యను అందిస్తోంది. పెద్ద సంఖ్యలో ఫ్రెంచ్ విశ్వవిద్యాలయాలు ఇప్పుడు ఇంగ్లీషులో కూడా కోర్సులను అందిస్తున్నాయి. దీంతో భారతీయ విద్యార్థులకు అక్కడ చదవడం సులభమవుతోంది. పట్టభద్రులయ్యాక అంతర్జాతీయ విద్యార్థులు ఫ్రాన్స్‌లో ఉండి పనిచేసేందుకు అవకాశం ఉంది.

న్యూజిలాండ్: ఈ దేశం భారత్ విద్యార్థులకు ప్రాచుర్యం పొందిన మరో దేశంగా మారింది. అనుకూలమైన వీసా నియమాలు, పనిచేయడానికి సులభమైన అవకాశాలు దీనికి ఒక కారణంకాగా, దేశంలోని విశ్వవిద్యాలయాలు మంచి విద్య, పరిశోధన అవకాశాలను అందిస్తున్నాయి. వీటన్నింటికీ మించి న్యూజిలాండ్ ప్రపంచంలోని అత్యంత సురక్షిత దేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం గమనార్హం. ఆయా అంశాలు ఈ దేశాన్ని విద్యార్థులకు గమ్యస్థానంగా మారుస్తున్నాయి.

పోలాండ్, ఇటలీ, స్వీడన్ : పోలాండ్ తక్కువ వ్యయంతో విద్యా అవకాశాలు అందిస్తోంది. ఇటలీ విషయానికి వస్తే స్కాలర్‌షిప్‌లు ఇస్తూ ట్యూషన్ ఫీజుల వెసులుబాటును కల్పిస్తోంది. ఇక స్వీడన్‌లో ఇంగ్లీషులో బోధించే అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలూ లభిస్తున్నాయి.

# రాబడిపై పన్ను సున్నా...

## అందుబాటులో పలు రకాల ట్యాక్స్ ఫ్రీ బాండ్లు
## అధిక ఆదాయ వర్గాలకు ఎంతో ఆకర్షణీయం
## ప్రభుత్వరంగ సంస్థల జారీ
## అత్యుత్తమ రేటింగ్‌లు
## డిఫాల్ట్ దాదాపుగా ఉండదు
## పెట్టుబడుల్లో వైవిధ్యానికీ మెరుగైన ఎంపికే
## ఏడాదికోసారి రాబడి చెల్లింపులు

కొత్త బడ్జెట్‌లో ఆదాయపన్ను మినహాయింపు రాయితీలను గణనీయంగా పెంచడంతో మధ్యతరగతికి పెద్ద ఊరట లభించింది. వేతన జీవులకు స్టాండర్డ్ డిడక్షన్‌తో కలుపుకుని రూ.12.75 లక్షలు, ఇతరులకు రూ.12 లక్షల ఆదాయం ఉన్నా కానీ కొత్త విధానంలో రూపాయి పన్ను లేకుండా చేశారు ఆర్థిక మంత్రి. ఇప్పటికీ అధిక ఆదాయ పరిధిలో ఉండి, పన్ను ఆదా పెట్టుబడుల కోసం అన్వేషించే వారికి మెరుగైన మార్గం ఒకటి ఉంది. పన్ను ఆదా చేసే ట్యాక్స్ ఫ్రీ బాండ్లను ఎంపిక చేసుకోవడమే. వీటి నుంచి వచ్చే రాబడిపై ఎలాంటి పన్ను చెల్లించక్కర్లేదు. ఇందులో ఉండే ప్రయోజనాలు, ఎలా ఇన్వెస్ట్ చేయాలి? తదితర వివరాలతో కూడిన కథనమే ఇది... బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీలు), చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులపై వచ్చే రాబడికి ఎలాంటి పన్ను ఆదా ప్రయోజనం లేదు. దీంతో రూ.12 లక్షలకు పైన ఆదాయం ఉన్న వారికి పన్ను ప్రయోజనం పరంగా ఇలాంటివి మెరుగైన సాధనాలు కాబోవు. ఎందుకంటే వీటిపై వచ్చే రాబడి పన్ను చెల్లింపుదారు వార్షిక ఆదాయానికి కలుస్తుంది. దాంతో చెల్లించాల్సిన పన్ను భారం పెరిగిపోతుంది. ఫలితంగా నికర ఆదాయం రూ.12.75 లక్షలకు మించిపోవచ్చు. దీనివల్ల పన్ను ఆదా రాయితీని కోల్పోవాల్సి వస్తుంది. కనుక అధిక ఆదాయం పరిధిలో ఉన్న వారికి అందుబాటులో ఉన్న మెరుగైన సాధనం ట్యాక్స్ ఫ్రీ బాండ్లే. ఎందుకంటే ఈ బాండ్లపై వచ్చే రాబడి ఇన్వెస్టర్ వార్షిక ఆదాయానికి కలవదు. దీంతో ఈ మేరకు ప్రయోజనం పొందొచ్చు. ముఖ్యంగా రూ.12 లక్షల స్థాయిలో ఆదాయం కలిగిన వృద్ధులు (సీనియర్ సిటిజన్లు/60 ఏళ్లు నిండిన వారు) తమ రిటైర్మెంట్ నిధిలో కొంత మొత్తాన్ని ఈ ట్యాక్స్ ఫ్రీ బాండ్లలో ఇన్వెస్ట్ చేసుకోవడం మెరుగైన నిర్ణయమే అవుతుంది. తద్వారా వారి పన్ను వర్తించే ఆదాయం రూ.12 లక్షలకు మించకుండా చూసుకోవచ్చు.

### పలు సంస్థల నుంచి బాండ్లు..

గతంలో పలు ప్రభుత్వరంగ సంస్థలు జారీ చేసిన ట్యాక్స్ ఫ్రీ బాండ్లు ప్రస్తుతం బీఎస్ఈ, ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో క్యాష్ విభాగంలో ట్రేడ్ అవుతున్నాయి. వీటిల్లో కొన్నింటిలో మెరుగైన లిక్విడిటీ (కొనుగోళ్లు, అమ్మకాల పరిమాణం)ని గమనించొచ్చు. ఇంకా 11 ఏళ్ల కాల వ్యవధితో బాండ్లు లభిస్తున్నాయి. ప్రస్తుతం వీటిల్లో పన్ను రహిత రాబడి రేట్లు 5.5%-%5.9 శాతం మధ్య ఉన్నాయి. పెట్టుబడికి రక్షణ, అదే సమయంలో స్థిరమైన ఆదాయం కోరుకునే వారికి ఇవి మెరుగైన ఆప్షన్ అని విశ్లేషకులు చెబుతున్నారు. 2012 నుంచి 2016 మధ్య కాలంలో 14 ప్రభుత్వరంగ ఇన్‌ఫ్రా ఫైనాన్స్ కంపెనీలు (ఎన్‌హెచ్ఏఐ, ఐఆర్ఎఫ్‌సీ, పీఎఫ్‌సీ తదితర) సెక్యూర్డ్ (రక్షణతో కూడిన) ట్యాక్స్ ఫ్రీ బాండ్లను జారీ చేశాయి. వీటి కాల వ్యవధి 10, 15, 20 ఏళ్ల చొప్పున ఉంది. ఈ బాండ్లలో పెట్టుబడులపై రాబడి చెల్లింపులు ఏడాదికోసారి చేస్తారు. వీటికి అధిక భద్రతను సూచించే 'ఏఏఏ' రేటింగ్‌ను క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు ఇచ్చాయి. గతంలో జారీ చేసిన అన్ని ట్యాక్స్ ఫ్రీ బాండ్ల సిరీస్‌లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో లిస్ట్ అయి ఉన్నాయి. ఇప్పటి వరకు 193 ఇష్యూలు రాగా, అందులో 57 బాండ్ల మెచ్యూరిటీ (కాలవ్యవధి) ముగిసిపోయింది. మిగిలిన ట్యాక్స్ ఫ్రీ బాండ్లు ప్రస్తుతం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ట్రేడ్ అవుతున్నాయి. వీటి మెచ్యూరిటీ సగటున 11 ఏళ్ల వరకు ఉంది. ప్రభుత్వరంగ సంస్థలు జారీ చేసిన ఈ బాండ్లలో రిస్క్ చాలా చాలా తక్కువ. ఒక విధంగా ఉండదనే చెప్పుకోవాలి. దీనికితోడు పన్ను ప్రయోజనం కూడా ఉండడం అదనపు ఆకర్షణ.

### తక్కువ ఆదాయం ఉన్న వారికి..?

ఆదాయపన్ను పరిధిలో లేకుండా.. ఆదాయం తక్కువగా ఉన్న వారు ప్రత్యామ్నాయాలను పరిశీలించొచ్చు. 'ఏఏఏ' రేటెడ్ కార్పొరేట్ బాండ్లలో రిస్క్ కొంత తక్కువగా ఉంటుంది. వీటిల్లో ఈల్డ్స్ 7.4 శాతం మేర ఉన్నాయి. అలాగే, వృద్ధులకు బ్యాంక్ ఎఫ్‌డీలపై 8 శాతం వరకు వడ్డీ రేటు ప్రస్తుతం లభిస్తోంది. కానీ, కార్పొరేట్ బాండ్లు, బ్యాంక్ ఎఫ్‌డీలపై వచ్చే రాబడి పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. మెచ్యూరిటీతో సంబంధం లేకుండా ఆయా పెట్టుబడులపై ఏటా వచ్చే రాబడిని ఆదాయానికి కలిపి చూపించి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అధిక ఆదాయపన్ను శ్లాబు రేటులో ఉన్న వారికి పన్ను చెల్లింపులు పోగా మిగులు నికర రాబడి 4.6-5.1 శాతం మించదు. అయితే, తక్కువ ఆదాయ శ్లాబుల్లో ఉన్న వారు, పన్ను వర్తించేంత ఆదాయం లేని వారికి.. కార్పొరేట్ బాండ్లు, బ్యాంక్ ఎఫ్‌డీలు తదితర సాధనాలను పరిశీలించొచ్చు. ఎందుకంటే వీటి నుంచి వచ్చే వడ్డీ రాబడి కలిసిన తర్వాత కూడా వారి ఆదాయం పన్ను పరిధిలోకి రాదు.

### ఎంపిక ఎలా..?

ఈ బాండ్ల ఎంపిక అంత కష్టమైన విషయం కాదు. ముఖ్యంగా చూడాల్సింది లిక్విడిటీయే. అంటే ఆయా బాండ్లు రోజువారీగా ఎక్స్ఛేంజ్‌లలో ట్రేడ్ అవ్వడంతోపాటు, తగినంత ట్రేడింగ్ వ్యాల్యూమ్ కూడా ఉండాలి. దీనివల్ల కొనుగోలు, విక్రయం సులభంగా మారుతుంది. ఆ తర్వాత చూడాల్సిన మరో ముఖ్యమైన అంశం బాండ్ ఈల్డ్స్ టు మెచ్యూరిటీ (వైటీఎం). అంటే ఆయా బాండ్‌పై మిగిలి ఉన్న కాలానికి ఎంత రాబడి వస్తుందో ఇది తెలియజేస్తుంది. అధిక లిక్విడిటీ ఉన్న బాండ్‌ను మెరుగైన ధరపై కొనుగోలు చేసుకోవచ్చు. అదే లిక్విడిటీ తగినంత లేని చోట (అమ్మకాలకు ఎక్కువ మంది లేనప్పుడు) బాండ్ కొనుగోలు వ్యయం పెరిగిపోతుంది. దీనివల్ల ఈల్డ్ తగ్గిపోతుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ డేటా ప్రకారం ప్రస్తుతం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో ట్రేడ్ అవుతున్న వాటిల్లో 20 బాండ్లలో మెరుగైన లిక్విడిటీ ఉంటోంది. ఉదాహరణకు 'ఆర్ఈసీ బాండ్ '871ఆర్ఈసీ28'ను 2014లో 8.71 శాతం వార్షిక రేటుపై జారీ చేయగా.. గత నెలరోజులుగా రోజువారీ ట్రేడింగ్ వ్యాల్యూమ్ ఇందులో 1,534గా ఉంటోంది. ఈ బాండ్‌లో ఇటీవలి వైటీఎం 5.9 శాతంగా ఉంది.

### ఇది అనుకూల తరుణం..

ఆర్‌బీఐ ఇటీవలే రెపో రేటును పావు శాతం తగ్గించింది. రానున్న రోజుల్లో మరో 50 బేసిస్ పాయింట్ల వరకు (0.50 శాతం) రేట్లు తగ్గుతాయని విశ్లేషకుల అంచనాగా ఉంది. ఇప్పటికీ దీర్ఘకాల డెట్ సాధనాలపై రాబడులు మెరుగ్గానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. కనుక డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెట్టుకోవాలని భావించే వారికి ప్రస్తుతం అనుకూల సమయం. పన్ను లేకపోవడం, పెట్టుబడులపై గరిష్ఠ పరిమితి లేకపోవడంతో ట్యాక్స్ ఫ్రీ బాండ్లు అధిక ఆదాయ వర్గాలకు మెరుగైన సాధనం అవుతుంది. పైగా ట్యాక్స్ ఫ్రీ బాండ్ల జారీ నిలిచిపోయింది. అంటే కొత్తగా బాండ్ల ఇష్యూలు రావడం లేదు. కనుక వీటిల్లో పెట్టుబడులు పెట్టుకోవాలంటే సెకండరీ మార్కెట్లో ట్రేడ్ అవుతున్న వాటి నుంచే ఎంపిక చేసుకోవాలి. ఇన్వెస్టర్లు ఇక్కడి నుంచి ఎంత కాలానికి పెట్టుబడులు పెట్టుకోవాలని అనుకుంటున్నారో.. అంత కాలంలో మెచ్యూరిటీ తీరిపోయే ట్యాక్స్ ఫ్రీ బాండ్లను ఎంపిక చేసుకోవడం మంచి నిర్ణయం అవుతుంది.

రిటర్నులు ఆకర్షణీయం

సెకండరీ మార్కెట్లో ట్యాక్స్ ఫ్రీ బాండ్లలో పెట్టుబడులు పెట్టే వారు మార్కెట్ రేటు కంటే ప్రధానంగా ఈల్డ్స్ టు మెచ్యూరిటీ (వైటీఎం)పైనే దృష్టి సారించాలి. ఇన్వెస్టర్ ఒక బాండ్‌ను కొనుగోలు చేసిన దగ్గర్నుంచి, అది మెచ్యూరిటీ అయ్యే వరకు ఏటా వచ్చే రాబడిని వైటీఎం సూచిస్తుంది. 15 ట్యాక్స్ ఫ్రీ బాండ్ల సిరీస్‌లలో ప్రస్తుతం వైటీఎం 5.5 శాతం నుంచి 5.9 శాతం మధ్య ఉంది.

# విశ్వపు వెలుగుల గుట్టు విప్పింది

## గుర్తించిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్

అనంత విశ్వంలో మనకు అత్యంత సుదూరంలో ఉన్న ఒక నక్షత్ర మండలాన్ని జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తాజాగా గుర్తించింది. దీన్ని అత్యంత ఆదిమ గెలాక్సీల్లో ఒకటిగా భావిస్తున్నారు. ఎదుకంటే విశ్వావిర్భావానికి మూల కారణమని భావిస్తున్న బిగ్‌బ్యాంగ్ జరిగిన కేవలం 33 కోట్ల ఏళ్లకే అది పురుడు పోసుకుంది! విశ్వం వయసు 1,380 కోట్ల ఏళ్లని అంచనా. ఈ లెక్కన ఈ గెలాక్సీ ఎంత పురాతనమైనదో అర్థం చేసుకోవచ్చు. దీనికి జేడ్స్-జీఎస్-జెడ్13-1గా సైంటిస్టులు నామకరణం చేశారు. భూమి వయసు 450 కోట్ల సంవత్సరాలన్నది తెలిసిందే. అయితే, "జేడ్ గెలాక్సీ కేవలం 230 కాంతి సంవత్సరాల విస్తీర్ణంలోనే వ్యాపించింది. ఆ లెక్కన మన పాలపుంత కంటే ఇది వందలాది రెట్లు చిన్నదే" అని సైంటిస్టులు వివరించారు. కానీ దీని గుర్తింపుకు ఉన్న విశిష్టత అంతా ఇంతా కాదు.

### చీకట్లను చీల్చుకుని...

మనకు ఇప్పటిదాకా తెలిసిన అత్యంత పురాతన గెలాక్సీల్లో జేడ్స్ నాలుగోది. కానీ వాటన్నింట్లోకీ ఇది అత్యంత ప్రకాశవంతమైనది మాత్రం ఇదే. తద్వారా అయానీకరణ దశకు జేడ్స్ తొలి రుజువుగా నిలిచిందని ఈ అధ్యయనంలో పాల్గొన్న సైంటిస్టుల బృందం సంబరపడుతోంది. బిగ్‌బ్యాంగ్‌తో పురుడు పోసుకున్న విశ్వం క్షణాల వ్యవధిలోనే శరవేగంగా, అనంతంగా విస్తరించడం మొదలు పెట్టిందన్నది సైంటిస్టుల భావన. నవజాత దశను దాటి కాస్త చల్లబడ్డాక చాలాకాలం పాటు వైశ్విక అంధకార యుగం కొనసాగిందని చెబుతారు. ఆ దశలో విశ్వం మొత్తాన్నీ హైడ్రోజన్ వాయువు దట్టంగా కప్పేయడమే ఇందుకు కారణం. "దాంతో విశ్వమంతా కేవలం హైడ్రోజన్, హీలియం, కృష్ణరాశితో కూడిన ముద్దగా మిగిలిపోయింది. ఆ తర్వాత విశ్వపు తొలి తారలు, కృష్ణబిలాలు, గెలాక్సీలు పురుడుపోసుకున్నాయి. వాటినుంచి నుంచి అతి శక్తిమంతమైన పరారుణ కాంతి ఉద్గారాలు వెలువడ్డాయి. విశ్వాన్ని చిరకాలంగా కప్పి ఉంచిన తటస్థ హైడ్రోజన్ వాయు మండలాన్ని ఛేదించాయి. తొట్టతొలి వెలుగు కిరణాలుగా నిలిచిపోయాయి" అని పెన్‌హెగన్ యూనివర్సిటీ కాస్మిక్ డాన్ సెంటర్‌కు చెందిన ఆస్ట్రో ఫిజిసిస్టు జోరిస్ విట్‌స్కాక్ వెల్లడించారు. తాజా అధ్యయనానికి ఆయనే సారథ్యం వహించారు. "అలా విశ్వం అయానీకరణ దశలో తొలిసారిగా వెలుగులు విరజిమ్మడం మొదలైంది. అందుకే దీన్ని విశ్వానికి పొద్దు పొడుపుగా చెబుతుంటారు. జేడ్స్ గెలాక్సీ సరిగ్గా ఆ పరివర్తన దశకు చెందినదని తేలింది" అని విట్‌స్కాక్ వివరించారు. "ఇప్పటిదాకా మనకు చిక్కిన ఇతర సుదూర గెలాక్సీలకు భిన్నంగా జేడ్స్ అత్యంత స్పష్టంగా కన్పిస్తుండటం వెనక కారణం కూడా ఇదే. అందులో అత్యంత శక్తిమంతమైన పరారుణ రేడియేషన్ వంటిది ఉందనేందుకు ఇది నిదర్శనం. అయానీకరణం చెందిన హైడ్రోజన్ దాని చుట్టూ భారీగా పరుచుకుని ఉంది" అని చెప్పుకొచ్చారు. ఈ అధ్యయన వివరాలను జర్నల్ నేచర్‌లో ప్రచురించారు.

# ఆదిమ గెలాక్సీ చిక్కింది



# ప్రజా ఆరోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు చేశాం



హిసార్ (హర్యానా) : ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల క్లోను ఖర్చు చేసినట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించింది' అని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నాం' అని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# ఆఫ్‌షోర్ మైనింగ్‌కు ప్రయివేటు టెండర్లను ప్రభుత్వం రద్దు చేయాలి




న్యూఢిల్లీ : కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్ (సముద్ర తీరప్రాంతంలో ఇసుక, సముద్రంలో సహజ సంపద, సున్నపు మట్టి)కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుంది. జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయంలోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు. కేరళలో 11 లక్షల మందికిపైగా ప్రజలు చేపల వేటపై ఆధారపడుతున్నారు. ఈ మైనింగ్ వల్ల వారి జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ మైనింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని అంచనా వేయకుండానే ఉద్దేశపూర్వకంగానే మోడీ ప్రభుత్వం ప్రయివేటుకి అప్పగించడం ఆందోళకరం అని ఆయన లేఖలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని రాహుల్ లేఖలో పేర్కొన్నారు.

# శిథిలాల నుండి సజీవంగా గర్భవతి..!



మయన్మార్ : మయన్మార్-థాయ్ లాండ్ దేశాలను మహా భూకంపం కుదిపేసింది.. ఈ ఘోర విపత్తులో మృతుల సంఖ్య 1700 దాటినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే మృతదేహాలు కంపుకొడుతున్నాయి. ఎన్నో ఇబ్బందుల మధ్య సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.. శిథిలాల కింద చిక్కుకుపోయినవారిని రక్షించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.. మూడు రోజుల అనంతరం సహాయక సిబ్బంది ఓ గర్భిణిని సజీవంగా శిథిలాల కింది నుంచి బయటకు తెచ్చారు. మాండలేలోని గ్రేట్‌వాల్ హెూటల్ శిథిలాల నుంచి ఆమెను బయటకు తీసినట్లు అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఈక్రమంలో శిథిలాల కింద చిక్కుకుపోయిన తమవారు సజీవంగా ఉండొచ్చనే ఆశతో అనేకమంది తమ చేతులతోనే శిథిలాలను తొలగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. శిథిలాలను పూర్తిగా తొలగించడానికి కనీసం రెండు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. మయన్మార్, థాయ్ లాండ్ దేశాలను ఆదుకోవడానికి ప్రపంచ దేశాలు ముందుకొచ్చాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు, ఆహార ప్యాకెట్లను అందించింది. అటు అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రిని పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో-గుటెరస్ వెల్లడించారు.

# రూ.25 లక్షల రివార్డు ఉన్న మహిళా మావోయిస్టు మృతి



రారుపూర్ : సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించారు. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది.

## దూర దేశాల్లో నిత్య వేధింపులు
## దక్షిణకొరియా చిన్నారుల దైన్యం
## దర్యాప్తు కమిషన్ విచారణలో వెలుగులోకి
## దశాబ్దాలుగా లోపభూయిష్టంగా కార్యక్రమం
## ప్రభుత్వ క్షమాపణకు కమిషన్ సిఫార్సు

# దత్తత పర్వంలో... దారుణ కోణం!



దత్తత మాటున దారుణాలు. కొరియా యుద్ధం తాలూకు విషాదంలో మరో చీకటి అధ్యాయం. దీనికి సంబంధించి తాజాగా బహిర్గతమైన విషయాలు విస్మయం కలిగిస్తున్నాయి. 1950ల్లో యుద్ధం కారణంగా దక్షిణ కొరియా పేదరికంలో కూరుకుపోయింది. జనం తమ సంతానాన్ని పోషించుకోలేని దుస్థితికి దిగజారడంతో వారిని ఆదుకునే సాకుతో ప్రభుత్వం తెచ్చిన పథకం అక్రమాలకు నెలవుగా, అంతులేని విషాదానికి చిరునామాగా మారింది. తొలుత ప్రశంసలు అందుకున్నా విదేశీ దత్తత పథకంలోని చీకటి కోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో ఎన్నో అక్రమాలు జరిగాయని, లక్షలాది మంది చిన్నారులు సొంతవారికి దూరమై విదేశాల్లో కష్టాల పాలయ్యారని దీనిపై విచారణకు నియమించిన కమిషన్ కుండబద్దలు కొట్టింది. "ఇది పిల్లల భవిష్యత్తులో క్రూర చెలగాటం. దీనికి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి" అని సిఫార్సు చేసింది. దత్తత పేరుతో దూర దేశాలకు తరలిపోయిన తమ చిన్నారుల కన్నీటి గాథలు దక్షిణ కొరియన్లను కంటతడి పెట్టిస్తున్నాయిప్పుడు...!

## విదేశాల్లో మొదలైన కష్టాలు

దత్తత తీసుకున్న తల్లిదండ్రుల చెంత హాయిగా పెరిగిన పిల్లలు కొందరే. అత్యధికులు బానిసలుగా బతికారు. సరైన పోషణ, సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హింస, వేధింపులు నిత్యకృత్యమయ్యాయి. దత్తత తండ్రుల చేతుల్లో అత్యాచారాలకు బలైన అమ్మాయిలు కోకొల్లలు. దత్తత సమయంలో తప్పుడు ఊళ్లు, పేర్లు, అన్నీ మార్చేసిన కారణంగా అసలు తమ కన్న తల్లిదండ్రులు ఎవరనేదీ పెద్దయ్యాక ఆ పిల్లలకు తెలీకుండా పోయింది. నార్వేలో జీవిస్తున్న 60 ఏళ్ల ఇంగర్ టోన్ ఉయిలాండ్ షిన్ కన్నీటిగాథ ఇలాంటిదే. "13 ఏళ్ల వయసులో నన్ను దత్తత తీసుకుని నార్వేకు తీసుకొచ్చారు. తిండి, వాతావరణం ఏదీ నాకు సరిపడలేదు. పెంపుడు తండ్రి లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయి. నాకన్నా పెంపుడు కుక్కనే బాగా చూసుకునేవాళ్లు. చేసిన నేరానికి శిక్ష అనుభవించకుండానే వాళ్లు చనిపోయారు. నేను మాత్రం ఇలా మిగిలిపోయా. చిన్ననాటి జ్ఞాపకాలు, అందమైన బాల్యం, సర్వం కోల్పోయా" అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. అమెరికా, ఆస్ట్రేలియాతో పాటు యూరప్‌లోని ఎన్నో దేశాలకు దత్తు వెళ్లిన ఆయిలాండ్ వంటి చిన్నారుల కన్నీటిగాథలు కోకొల్లలని 'ట్రూత్ అండ్ రీకన్సిలియేషన్ కమిషన్' పేర్కొంది. మూడేళ్ల దర్యాప్తు తర్వాత బుధవారం సమగ్ర నివేదిక సమర్పించింది. అంతర్జాతీయ దత్తత చట్టాలు, చిన్నారుల పరిరక్షణపై 'ది హేగ్ ఒడంబడిక'ను దక్షిణ కొరియా ప్రభుత్వం తుంగలో తొక్కిందని కమిషన్ చైర్‌పర్సన్ పార్కసన్ యంగ్ మండిపడ్డారు.

## ఎందుకీ దుస్థితి?

1950వ దశకంలో కొరియా ద్వీపకల్పంలో మొదలైన యుద్ధమే ఈ దత్తత దారుణాలకు ప్రధాన కారణం. దేశ భూభాగంలో ఉత్తరభాగం డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా (డీపీఆర్‌కే)గా, దక్షిణభాగం రిపబ్లిక్ ఆఫ్ కొరియాగా రెండు ముక్కలైంది. ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించినాసరే అమెరికాసహా 17 దేశాలు ద.కొరియాకు మద్దతు ప్రకటించాయి. చైనా, రష్యాలు ఉత్తరకొరియాకు అండగా నిలబడ్డాయి. చాన్నాళ్లు కొనసాగిన ఈ యుద్ధంలో ఒక్క దక్షిణకొరియాలోనే దాదాపు 2,00,000 మందికిపైగా మహిళలు తమ భర్తలను కోల్పోయి వితంతువులుగా మిగిలిపోయారు. మరో 1,00,000 మంది చిన్నారులు అనాథలయ్యారు. వితంతులు తమ పిల్లలను పెంచే స్తోమతలేక అనాథాశ్రమాల్లో చేర్పించారు. దీంతో దేశవ్యాప్తంగా అనాథాశ్రయాల్లో చిన్నారుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోయింది. యుద్ధంకారణంగా పేదరికం కోరల్లో చిక్కుకుపోయిన ద.కొరియా సర్కార్‌కు వీళ్ల పోషణ పెద్ద భారంగా తయారైంది. యుద్ధంలో ద.కొరియాకు సాయంగా దేశంలో తిష్టవేసిన అమెరికా సైనికులు స్థానిక మహిళలతో సంబంధాలు పెట్టుకోవడంతో లక్షలాది మంది చిన్నారులు జన్మించారు. ఇలాంటి వాళ్లకు సమాజంలో ఆదరణ కరువైంది. ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. వితంతువుల పిల్లలు, అమెరికన్ల పిల్లలు, అనాథాశ్రయాల్లోని చిన్నారుల బాగోగులు చూసేందుకు ప్రభుత్వం విదేశీ దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీళ్లను దత్తత తీసుకునేందుకు పశ్చిమదేశాల్లోని జంటలు తెగ ఆసక్తి చూపించారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్‌లోని కొన్ని దేశాల నుంచి దత్తత డిమాండ్లు అధికమయ్యాయి. 1954లో ఈ ధోరణి ఊపందుకుంది. 1948 నుంచి 1960 వరకు సింగ్‌మాన్ రీ పాలనకాలంలో, తర్వాత పార్క్ చుంగ్ హీ హయాంలో 1961నుంచి 1979 కాలంలో ఈ పోకడ విపరీతంగా పెరిగిపోయింది.

## వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

దత్తత ప్రక్రియ పూర్తి లోపభూయిష్టమని, తమను అన్యాయంగా, అక్రమంగా విదేశాలకు తరలించారని చాలామంది చిన్నారులు పెద్దయ్యాక ఫిర్యాదులు చేశారు. వాటిపై కమిషన్ దర్యాప్తులో విస్మయకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. "దత్తత ప్రక్రియ తప్పులతడకగా సాగింది. పేర్లు మార్చేయడం, తల్లిదండ్రులున్నా అనాథ అని పేర్కొనడం వంటి ఎన్నో అక్రమాలు వెలుగు చూశాయి. విదేశీ జంటలకు అప్పగింతపై నెలవారీ పరిమితి ఉన్నా ఆ కోటాను ప్రభుత్వమే తుంగలో తొక్కింది. అలా ప్రైవేట్ ఏజెన్సీలు దశాబ్దాలుగా లక్షలాది మంది చిన్నారులను విదేశాలకు తరలించాయి. ఉచితంగా జరగాల్సిన దత్తత ప్రక్రియలో అడుగడుగునా భారీగా నగదు చేతులు మారింది" అని కమిషన్ పేర్కొంది. ఎట్టకేలకు 2023లో దత్తత ప్రక్రియలో కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చారు. ఇకపై ప్రైవేట్ ఏజెన్సీలకు బదులు విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో దత్తత కార్యక్రమం నడుస్తుందని ప్రకటించింది. కానీ కమిషన్ వెల్లడించిన కఠోర వాస్తవాలపై మాత్రం ప్రభుత్వం పెదవి విప్పలేదు. తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని తేలినా క్షమాపణ చెప్పలేదు. దీనిపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## దారి తప్పిన పథకం

పశ్చిమ దేశాల జంటలకు అనాథలను దత్తతనిచ్చే కార్యక్రమం మొదట్లో సవ్యంగా సాగినా రానురాను ఇది అక్రమాలకు నెలవుగా తయారైంది. దత్తత ప్రక్రియ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం పూర్తిగా ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి చేతులు దులుపుకుంది. దీంతో ఈ ఏజెన్సీలు పశ్చిమదేశాల జంటల నుంచి అత్యధిక మొత్తాలను వసూలుచేసి వాళ్లకు నచ్చిన పిల్లలను విదేశాలకు తరలించడం మొదలెట్టాయి. ఇందుకోసం ఏజెన్సీలు ఎన్నో అక్రమ మార్గాలను ఎంచుకున్నాయి. అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు పిల్లల అసలు పేర్లను మార్చేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించేవారు. కుటుంబాలతో ఉంటున్న అందంగా, పుష్టిగా ఉన్న చిన్నారులు కొందరిని కిడ్నాప్ చేసి మరీ విదేశాలకు తరలించారు. కుటుంబాలకు చెందిన పిల్లలను అనాథలుగా ముద్రవేసి విదేశీ జంటలకు అప్పగించారు. ఇలా లక్షలాది మంది చిన్నారులను దేశం దాటించారు.

# నిజంగా హర్షణీయం!



కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని సమూలంగా మార్చేసింది. దాని పర్యవసానాల్లో ఒకటి, బయటికి వెళ్లే పనిలేకుండా చేయగలిగే పనుల గురించి ఆలోచించడం. అలాంటి ఒక కారణంతో మొదలైన 'హర్షణీయం' తెలుగు పాడ్‌కాస్ట్, సమస్త సాహిత్య ప్రపంచాన్ని తెలుగు గడపలోకి తెచ్చిపెట్టింది. అంతేనా? అనువాద ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే ఏ భాషవారికైనా ఒక ఆన్ లైన్ నిధిగా రూపొందింది. 2020 మార్చ్‌లో ముందు తెలుగులో ప్రారంభమై, తర్వాత తెలుగు%-% ఆంగ్లంగా మారి, అటుపై ఆంగ్లంలోకి కూడా వ్యాపించిన ఈ పాడ్‌కాస్ట్ 'నూరు మంది అనువాదకుల' సిరీస్‌ను ఇటీవలే ముగించుకుంది. ఇందులో మలయాళం, తమిళం, కన్నడం, గుజరాతీ లాంటి భారతీయ భాషల్లోంచి ఆంగ్లంలోకి అనువదిస్తున్నవారితో పాటు%-% థాయి, ఉజ్బెక్, వియత్నమీస్, హంగేరియన్, తుర్కిష్, నార్వేజియన్, మంగోలియన్, కిస్వాహిలీ లాంటి భాషల ఆంగ్లానువాదకుల ఇంటర్వ్యూలు ఉన్నాయి. దోస్తోవ్‌స్కీ ఉపరితల అంశాల మీద సమయం వృథా చేయరని చెబుతారు, గతేడాదే 'బ్రదర్స్ కరమజోవ్'కు మరో ఆంగ్లానువాదం వెలువరించిన మైకేల్ ఆర్. కట్జ్. మనిషిని మలిచే కీలక క్షణాలు, విశ్వాసం, నైతికత, హింస, తీవ్రోద్వేగాల మీద దోస్తోవ్‌స్కీ దృష్టి ఉంటుందని అంటారు. పంతొమ్మిదో శతాబ్దపు రష్యన్ సాహిత్యాన్ని బోధించే మైకేల్ సుమారు 20 రష్యా నవలల్ని అనువదించారు. దోస్తోవ్‌స్కీ 'నోట్స్ ఫ్రమ్ అండర్‌గ్రౌండ్'లోని తొలి 30 పేజీలు అనువాదానికి అసలు లొంగనివని ఆయన అభిప్రాయం. ఒక పుస్తకం పుట్టించే తక్షణ స్పందనే దాన్ని అనువాదానికి పూనుకునేలా చేస్తుందని చెబుతారు అరుణవ సిన్హా. పదహారేళ్ల కాలంలో సుమారు 80 పుస్తకాల్ని బంగ్లా నుంచి ఆయన ఆంగ్లంలోకి అనువదించారు. సగటున ఏడాదికి ఐదు పుస్తకాలు! ఒక దానిలో దిగితే అందులో మునిగిపోవడమే ఇంత వేగంగా అనువదించడానికి కారణమంటారు. ఫుట్‌నోట్ ఇవ్వాల్సి రావడాన్ని ఒక వైఫల్యంగా చూస్తారు హిందీ, ఉర్దూ నుంచి అనువాదాలు చేసే అమెరికన్ డైసీ రాక్‌వెల్. భాషల మీద ప్రేమతో ఆమె దాదాపు పదిహేను భాషలు నేర్చుకున్నారు. ఇంకా, కరీమ్ అబ్దుల్ రహమాన్ (కుర్దిష్), జెస్సికా కోహెన్ (హీబ్రూ), లోలా రోజర్స్ (ఫిన్నిష్) లాంటివాళ్లు ఈ పాడ్‌కాస్ట్‌లో తమ ఆలోచనలను పంచుకున్నారు. అనువాద క్రాఫ్ట్‌తో పాటు మొత్తంగా అనువాద ఎకో సిస్టమ్ గురించి ఇంత విస్తారంగా ఒకేచోట మాట్లాడిన పాడ్‌కాస్ట్ ప్రపంచంలో ఇంకోటి లేదని ఐస్‌లాండిక్ అనువాదకురాలు విక్టోరియా క్రిబ్ కితాబునివ్వడం హర్షణీయం అందుకున్న ప్రశంసల్లో ఒకానొకటి. మూడు దశాబ్దాలుగా స్నేహితులైన ఇంజినీరింగ్ క్లాస్‌మేట్లు హర్ష, అనిల్, గిరి ఉద్యోగాలు చేస్తూనే, పాఠకులుగా తమ అభిరుచితో 'హర్షణీయం' మొదలుపెట్టారు. ఇందులో హర్ష కథకుడు, అనిల్ అనువాదకుడు, గిరి సాంకేతిక నిపుణుడు. వక్తలను ఎంచుకోవడం, ప్రశ్నలు కూర్చుకోవడం ముగ్గురూ కలిసి చేస్తారు. ఎడిటింగ్ బాధ్యత కుదిరినవాళ్లు తీసుకుంటారు. ఇంటర్వ్యూలు మాత్రం అనిల్ చేస్తారు. సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేయడంలో ప్రొఫెసర్ మృణాళిని 'అక్షర యాత్ర' తమకు స్ఫూర్తి అంటారు. ముందు తెలుగు రచయితల సంభాషణలతో మొదలుపెట్టి, తర్వాత ఇరవై నాలుగు రాష్ట్రాల్లోని పర్యావరణవేత్తల అభిప్రాయాలకు వేదికై, బిభూతీభూషణ్ బంధోపాధ్యాయ 'వనవాసి' నవలను యాభై వారాలు ఆడియోగా ఇచ్చి, తర్వాత అనువాదకుల వైపు మళ్లారు. లోప్రొఫైల్‌లో ఉండే అనువాదకుల మెయిల్స్, కాంటాక్ట్ నంబర్స్ సంపాదించడం, వాళ్లకు తమ వివరాలు చెబుతూ సందేశాలు పంపడం, ఒక్కోసారి ఎనిమిది నెలల తర్వాత కుదురుతుందని చెబితే వేచివుండి(ఉదా: మైకేల్ కట్జ్) మళ్లీ సంప్రదించడం, ప్రశ్నలు ముందే పంపడం, విదేశీయుల సమయాన్ని బట్టి రాత్రుళ్లు మాట్లాడటం, వివాదాల జోలికి పోకుండా పుస్తకాల మీదే ఫోకస్ పెట్టడం వీళ్ల పనితీరు. ఎక్కువ అనువాదాలు జరిగే ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ అనువాదకులు కూడా సహజంగానే ఈ పాడ్‌కాస్ట్‌లో చోటుచేసుకున్నారు. 'ది హర్షణీయం పాడ్‌కాస్ట్ అండ్ ఇట్స్ ఇటాలియన్ లిటరేచర్ ఇన్ ట్రాన్స్‌లేషన్ ' పేరుతో 'ద గ్లోబల్ లిటరేచర్ ఇన్ లైబ్రరీస్ ఇనీషియేటివ్' 2024 నవంబర్‌లో వీళ్ల పాడ్‌కాస్ట్‌ను ప్రస్తావించడం విశేషం. కొన్నింటికి కాలం కూడా కలిసిరావాలి. ఇంకో కాలంలో అయితే ఇలాంటిది జరిగే అవకాశం లేదు. కొన్ని మెయిల్స్‌తో, ఒక్క ఫోన్‌కాల్‌తో ప్రపంచంలో ఎక్కడో ఉన్నవారితో సంభాషించడం ఎలా సాధ్యం? కాని కలిసొచ్చే కాలంలో కూడా ఎంతమంది ఇలాంటి పనికి పూనుకున్నారు? అందుకే వీళ్ల పని హర్షణీయం. తెలుగు భాషలోని 56 అక్షరాలన్ని దేశాల వారితోనైనా మాట్లాడాలని సరదాగా వీళ్లు పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. అనువాదకుల సిరీస్‌లో భాగంగా, గతేడాది ప్రతిష్ఠాత్మక బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌లోని పదముగ్గురు అనువాదకులతోనూ సంభాషించారు. ఈ ఏడాది లాంగ్‌లిస్ట్‌లోని రిఫరెన్సుల్ని సాక్షాత్తూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' అడ్మినిస్ట్రేటర్ ఫియామెత్తా రోకో ఇచ్చి ఇంటర్వ్యూలకు సహకరించడం వీళ్ల విశ్వసనీయతకు చిహ్నం. ఈ సంభాషణలు ఈ ఏప్రిల్‌లోనే ప్రసారం అవుతాయి. అక్కడివాళ్లను ఇక్కడికి తెస్తున్నారు సరే, తెలుగువాళ్లు అటుపోయే మార్గమేమిటి? 'తెలుగులో గొప్ప రచయితలు చాలామంది ఉన్నారు. కానీ ముందు ఆంగ్లంలోకి అనువాదం కావడంబీ ముఖ్యంగా యూకే, యూఎస్‌లో ప్రచురితం కావడం అతిపెద్ద సవాలు. దానికి నాణ్యమైన అనువాదకులతో పాటు నిబద్ధత ఉన్న ప్రచురణకర్తలు అవసరం' అని చెబుతారు అనిల్. తెలుగు సాహిత్యంలో ఆ వాతావరణం క్రమంగా చోటుచేసుకుంటోందనీ, రెండేళ్లలో సానుకూల మార్పు చూడబోతున్నామనీ అంటారు. ఇది ఇంకోరకంగా హర్షణీయం.

# నిజంగా హర్షణీయం!

కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని సమూలంగా మార్చేసింది. దాని పర్యవసానాల్లో ఒకటి, బయటికి వెళ్లే పనిలేకుండా చేయగలిగే పనుల గురించి ఆలోచించడం. అలాంటి ఒక కారణంతో మొదలైన 'హర్షణీయం' తెలుగు పాడ్‌కాస్ట్, సమస్త సాహిత్య ప్రపంచాన్ని తెలుగు గడపలోకి తెచ్చిపెట్టింది. అంతేనా? అనువాద ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే ఏ భాషవారికైనా ఒక ఆన్ లైన్ నిధిగా రూపొందింది. 2020 మార్చ్‌లో ముందు తెలుగులో ప్రారంభమై, తర్వాత తెలుగు-ఆంగ్లంగా మారి, అటుపై ఆంగ్లంలోకి కూడా వ్యాపించిన ఈ పాడ్‌కాస్ట్ 'నూరు మంది అనువాదకుల' సిరీస్‌ను ఇటీవలే ముగించుకుంది. ఇందులో మలయాళం, తమిళం, కన్నడం, గుజరాతీ లాంటి భారతీయ భాషల్లోంచి ఆంగ్లంలోకి అనువదిస్తున్నవారితో పాటు- థాయి, ఉజ్బెక్, వియత్నమీస్, హంగేరియన్, తుర్కిష్, నార్వేజియన్, మంగోలియన్, కిస్వాహిలీ లాంటి భాషల ఆంగ్లానువాదకుల ఇంటర్వ్యూలు ఉన్నాయి. దోస్తోవ్‌స్కీ ఉపరితల అంశాల మీద సమయం వృథా చేయరని చెబుతారు, గతేడాదే 'బ్రదర్స్ కరమజోవ్'కు మరో ఆంగ్లానువాదం వెలువరించిన మైకేల్ ఆర్. కట్జ్. మనిషిని మలిచే కీలక క్షణాలు, విశ్వాసం, నైతికత, హింస, తీవ్రోద్వేగాల మీద దోస్తోవ్‌స్కీ దృష్టి ఉంటుందని అంటారు. పంతొమ్మిదో శతాబ్దపు రష్యన్ సాహిత్యాన్ని బోధించే మైకేల్ సుమారు 20 రష్యా నవలల్ని అనువదించారు. దోస్తోవ్‌స్కీ 'నోట్స్ ఫ్రమ్ అండర్‌గ్రౌండ్'లోని తొలి 30 పేజీలు అనువాదానికి అసలు లొంగనివని ఆయన అభిప్రాయం. ఒక పుస్తకం పుట్టించే తక్షణ స్పందనే దాన్ని అనువాదానికి పూనుకునేలా చేస్తుందని చెబుతారు అరుణవ సిన్హా. పదహారేళ్ల కాలంలో సుమారు 80 పుస్తకాల్ని బంగ్లా నుంచి ఆయన ఆంగ్లంలోకి అనువదించారు. సగటున ఏడాదికి ఐదు పుస్తకాలు! ఒక దానిలో దిగితే అందులో మునిగిపోవడమే ఇంత వేగంగా అనువదించడానికి కారణమంటారు. ఫుట్‌నోట్ ఇవ్వాల్సి రావడాన్ని ఒక వైఫల్యంగా చూస్తారు హిందీ, ఉర్దూ నుంచి అనువాదాలు చేసే అమెరికన్ డైసీ రాక్‌వెల్. భాషల మీద ప్రేమతో ఆమె దాదాపు పదిహేను భాషలు నేర్చుకున్నారు. ఇంకా, కరీమ్ అబ్దుల్ రహమాన్ (కుర్దిష్), జెస్సికా కోహెన్ (హీబ్రూ), లోలా రోజర్స్ (ఫిన్నిష్) లాంటివాళ్లు ఈ పాడ్‌కాస్ట్‌లో తమ ఆలోచనలను పంచుకున్నారు. అనువాద క్రాఫ్ట్‌తో పాటు మొత్తంగా అనువాద ఎకో సిస్టమ్ గురించి ఇంత విస్తారంగా ఒకేచోట మాట్లాడిన పాడ్‌కాస్ట్ ప్రపంచంలో ఇంకోటి లేదని ఐస్‌లాండిక్ అనువాదకురాలు విక్టోరియా క్రిబ్ కితాబునివ్వడం హర్షణీయం అందుకున్న ప్రశంసల్లో ఒకానొకటి. మూడు దశాబ్దాలుగా స్నేహితులైన ఇంజినీరింగ్ క్లాస్‌మేట్లు హర్ష, అనిల్, గిరి ఉద్యోగాలు చేస్తూనే, పాఠకులుగా తమ అభిరుచితో 'హర్షణీయం' మొదలుపెట్టారు. ఇందులో హర్ష కథకుడు, అనిల్ అనువాదకుడు, గిరి సాంకేతిక నిపుణుడు. వక్తలను ఎంచుకోవడం, ప్రశ్నలు కూర్చుకోవడం ముగ్గురూ కలిసి చేస్తారు. ఎడిటింగ్ బాధ్యత కుదిరినవాళ్లు తీసుకుంటారు. ఇంటర్వ్యూలు మాత్రం అనిల్ చేస్తారు. సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేయడంలో ప్రొఫెసర్ మృణాళిని 'అక్షర యాత్ర' తమకు స్ఫూర్తి అంటారు. ముందు తెలుగు రచయితల సంభాషణలతో మొదలుపెట్టి, తర్వాత ఇరవై నాలుగు రాష్ట్రాల్లోని పర్యావరణవేత్తల అభిప్రాయాలకు వేదికై, బిభూతీభూషణ్ బంధోపాధ్యాయ 'వనవాసి' నవలను యాభై వారాలు ఆడియోగా ఇచ్చి, తర్వాత అనువాదకుల వైపు మళ్లారు. లోప్రొఫైల్‌లో ఉండే అనువాదకుల మెయిల్స్, కాంటాక్ట్ నంబర్స్ సంపాదించడం, వాళ్లకు తమ వివరాలు చెబుతూ సందేశాలు పంపడం, ఒక్కోసారి ఎనిమిది నెలల తర్వాత కుదురుతుందని చెబితే వేచివుండి(ఉదా: మైకేల్ కట్జ్) మళ్లీ సంప్రదించడం, ప్రశ్నలు ముందే పంపడం, విదేశీయుల సమయాన్ని బట్టి రాత్రుళ్లు మాట్లాడటం, వివాదాల జోలికి పోకుండా పుస్తకాల మీదే ఫోకస్ పెట్టడం వీళ్ల పనితీరు. ఎక్కువ అనువాదాలు జరిగే ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ అనువాదకులు కూడా సహజంగానే ఈ పాడ్‌కాస్ట్‌లో చోటుచేసుకున్నారు. 'ది హర్షణీయం పాడ్‌కాస్ట్ అండ్ ఇట్స్ ఇటాలియన్ లిటరేచర్ ఇన్ ట్రాన్స్‌లేషన్ ' పేరుతో 'ద గ్లోబల్ లిటరేచర్ ఇన్ లైబ్రరీస్ ఇనీషియేటివ్' 2024 నవంబర్‌లో వీళ్ల పాడ్‌కాస్ట్‌ను ప్రస్తావించడం విశేషం. కొన్నింటికి కాలం కూడా కలిసిరావాలి. ఇంకో కాలంలో అయితే ఇలాంటిది జరిగే అవకాశం లేదు. కొన్ని మెయిల్స్‌తో, ఒక్క ఫోన్‌కాల్‌తో ప్రపంచంలో ఎక్కడో ఉన్నవారితో సంభాషించడం ఎలా సాధ్యం? కాని కలిసొచ్చే కాలంలో కూడా ఎంతమంది ఇలాంటి పనికి పూనుకున్నారు? అందుకే వీళ్ల పని హర్షణీయం. తెలుగు భాషలోని 56 అక్షరాలన్ని దేశాల వారితోనైనా మాట్లాడాలని సరదాగా వీళ్లు పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. అనువాదకుల సిరీస్‌లో భాగంగా, గతేడాది ప్రతిష్ఠాత్మక బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌లోని పదముగ్గురు అనువాదకులతోనూ సంభాషించారు. ఈ ఏడాది లాంగ్‌లిస్ట్‌లోని రిఫరెన్సుల్ని సాక్షాత్తూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' అడ్మినిస్ట్రేటర్ ఫియామెత్తా రోకో ఇచ్చి ఇంటర్వ్యూలకు సహకరించడం వీళ్ల విశ్వసనీయతకు చిహ్నం. ఈ సంభాషణలు ఈ ఏప్రిల్‌లోనే ప్రసారం అవుతాయి. అక్కడివాళ్లను ఇక్కడికి తెస్తున్నారు సరే, తెలుగువాళ్లు అటుపోయే మార్గమేమిటి? 'తెలుగులో గొప్ప రచయితలు చాలామంది ఉన్నారు. కానీ ముందు ఆంగ్లంలోకి అనువాదం కావడంబీ ముఖ్యంగా యూకే, యూఎస్‌లో ప్రచురితం కావడం అతిపెద్ద సవాలు. దానికి నాణ్యమైన అనువాదకులతో పాటు నిబద్ధత ఉన్న ప్రచురణకర్తలు అవసరం' అని చెబుతారు అనిల్. తెలుగు సాహిత్యంలో ఆ వాతావరణం క్రమంగా చోటుచేసుకుంటోందనీ, రెండేళ్లలో సానుకూల మార్పు చూడబోతున్నామనీ అంటారు. ఇది ఇంకోరకంగా హర్షణీయం.

# సినిమా చిత్రం

## ఈ వారం చిత్రాలు.. కంటెంట్ లో ఏది బెస్ట్ అంటే..?



ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో వివిధ సినిమాలు రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎగ్జామ్స్ టైమ్ అయినా.. పలు చిత్రాలు విడుదలయ్యాయి. రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్, ఎంపురాన్, వీర ధీర సుర మూవీలు సందడి చేశాయి. మరి ఆ సినిమాలు ఎలా ఉన్నాయి? వంటి పలు విషయాలపై అనాలిసిస్ మీకోసం..అయితే ఈ వారం రిలీజ్ అయిన వాటిలో కంటెంట్ పరంగా బెస్ట్ ఆప్షన్ విక్రమ్ వీర ధీర శూర అని అంతా చెబుతున్నారు. తంగలాన్ తర్వాత విక్రమ్ నటించిన ఆ సినిమాను ఎస్ యూ అరుణ్ కుమార్ తెరకెక్కించారు. ఎస్ జే సూర్య, దుషార విజయన్ తదితరులు నటించిన ఆ మూవీ.. కంటెంట్, సినిమాటిక్ వాల్యూస్ పరంగా పర్వాలేదు అని అంటున్నారు.అదే సమయంలో మూవీలో కాస్త తమిళ పైత్యం ఎక్కువైందని, అందుకే తెలుగు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపించకపోయే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. క్రిటిక్స్ కు పెద్దగా ఎక్కలేదు కానీ, ఒక వర్గం ఆడియన్స్ కు మాత్రం బాగా నచ్చిందని చెబుతున్నారు. ఖైదీ మూవీ అంత కాకపోయినా.. అలానే అనిపిస్తుందని అంటున్నారు.అయితే నితిన్ రాబిన్ హుడ్, సూపర్ హిట్ మూవీ సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ కూడా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. వెంకీ కుడుముల రాబిన్ హుడ్ ను తెరకెక్కించగా.. మ్యాడ్ స్క్వేర్ కు కళ్యాణ్ శంకరే దర్శకత్వం వహించారు. రెండు సినిమాలకు కూడా తెలుగు ఆడియన్స్ నుంచి పర్వాలేదు కొన్ని నవ్వుల కోసం అనే టాక్ వస్తుంది అని చెప్పాలి. రెండు చిత్రాలు కూడా కొన్ని నవ్వులు పూయిస్తున్నాయి.అదే సమయంలో రెండు మూవీల్లో కొన్ని నెగిటివ్స్ ఉన్నా.. కామెడీ పరంగా మాత్రం పర్వాలేదు అనే చెప్పాలి. స్టోరీ విషయంలో ఇంకాస్త వర్క్ చేయాల్సిందని రివ్యూస్ వస్తున్నాయి. మరోవైపు, మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎంపురాన్ మూవీ.. భారీ హైప్, బిల్డప్ మధ్య రిలీజ్ అయిన విషయం అందరికీ తెలిసిందే.కానీ ఎంపురాన్ లో ఇప్పుడు బిల్డప్ ఎక్కువ, కంటెంట్ తక్కువ అని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. ఎన్నో అంచనాలు క్రియేట్ చేసినా.. వీక్ మూవీగా మారిందని చెబుతున్నారు. మోహన్ లాల్ కు ఉన్న క్రేజ్ వల్ల మాలీవుడ్, ఓవర్సీస్ లో వసూళ్లు గట్టిగానే వస్తున్నాయని అంటున్నారు. అదే మూవీ బాగుంటే బ్లాక్ బస్టర్ రేంజ్ లో దూసుకుపోయేదని అంచనా వేస్తున్నారు. అయితే మాలీవుడ్ తోపాటు ఓవర్సీస్ లో ఎంపురాన్ కు కలెక్షన్లు బాగానే వస్తున్నాయన్నమాట. కానీ కంటెంట్ పరంగా చూసుకుంటే మాత్రం విక్రమ్ వీర ధీర శూరనే టాప్ అని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. ఆ తర్వాత రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్ అని చెబుతున్నారు. మరి మీరు ఏ ఏ సినిమాలు చూశారు? మీకు ఏది నచ్చింది?



## బుచ్చిబాబుకు 'మెగా' క్లాస్?






ఉప్పెన సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు సానా. అతడికది తొలి చిత్రం. అందులో నటించిన హీరో హీరోయిన్లు కూడా కొత్త వాళ్లు. అయినా ఆ చిత్రం వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. దీంతో బుచ్చిబాబుతో సినిమా చేయడానికి పెద్ద స్టార్లు రెడీ అయ్యారు. ముందు జూనియర్ ఎన్టీఆర్‌తో తన సినిమా ఓకే అయింది. కానీ ఏవో కారణాలతో అది ముందుకు కదల్లేదు. ఐతేనేం రామ్ చరణ్‌తో 'పెద్ది' సినిమా పట్టాలెక్కింది. ఈ సినిమా కథ గురించి విజయ్ సేతుపతి, శివరాజ్ కుమార్ లాంటి వాళ్లు ఒక రేంజిలో ఎలివేషన్ ఇవ్వడంతో మెగా అభిమానులు ఎంతో ఎగ్జైట్ అయ్యారు. కానీ మొన్న రామ్ చరణ్ పుట్టిన రోజు కానుకగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు మాత్రం అంచనాలకు తగ్గట్లు లేవనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 'పుష్ప'లో బన్నీ లుక్‌కు దగ్గరగా చరణ్ లుక్ కనిపించడంతో అసంతృప్తి తప్పలేదు. 'పెద్ది' ఫస్ట్ లుక్స్‌కు సోషల్ మీడియాలో ఎక్కువగా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని మెగా ఫ్యామిలీ పీఆర్ టీం గుర్తించింది. ఈ నేపథ్యంలో చిరు-చరణ్ క్యాంప్ నుంచి అసంతృప్తి తప్పలేదని తెలుస్తోంది. ఫస్ట్ లుక్ రిలీజయ్యాక బుచ్చిబాబుకు 'మెగా' క్లాస్ తప్పలేదని సమాచారం. చిరు సైతం ఈ లుక్స్ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశాడట. ఐతే సుకుమార్, చరణ్ సహా అందరికీ చూపించి వాళ్లు ఓకే అన్నాకే లుక్స్ రిలీజ్ చేసిన బుచ్చిబాబు.. ఇప్పుడు ఏం మాట్లాడాలో తెలియని స్థితికి చేరుకున్నాడట. ఐతే ఫస్ట్ లుక్స్ విషయంలో మిశ్రమ స్పందన నేపథ్యంలో అతను ఎక్కువ నిరాశపడకుండా టీజర్ గ్లింప్స్ మీద ఫోకస్ పెట్టాడు. 20 సెకన్ల నిడివితో ఉగాది కానుకగా ఆదివారం సాయంత్రం ఈ గ్లింప్స్ రిలీజ్ కానుంది. ఇంతకుముందు 'కల్కి' ఫస్ట్ లుక్ రిలీజైనపుడు ట్రోలింగ్ జరగ్గా.. టీజర్ వచ్చాక అదంతా కొట్టుకుపోయింది. అలాగే 'పెద్ది' టీజర్ గ్లింప్స్ వస్తే ఇప్పుడున్న నెగెటివిటీ అంతా పక్కకు వెళ్లిపోతుందని బుచ్చిబాబు ధీమాగా ఉన్నట్లు సమాచారం.

## 'దేవర' విలన్ ఖరీదైన దొంగతనం



బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ ఇప్పటి వరకు ఎన్నో యాక్షన్ సినిమాల్లో హీరోగా నటించాడు. అంతే కాకుండా పలువురు హీరోలు నటించిన యాక్షన్ సినిమాల్లో కీలక పాత్రల్లో నటించడం ద్వారా యాక్షన్ హీరోగా, నటుడిగా పేరు సొంతం చేసుకున్నాడు. అయితే 'జ్యువెల్ థీఫ్' కోసం సైఫ్ చేసిన యాక్షన్ చాలా స్పెషల్ అని, ఆయన కెరీర్‌లోనే చాలా స్పెషల్‌గా నిలిచి పోతుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కూకీ గులాటీ, రాబీ గ్రెవాల్ సంయుక్తంగా రూపొందించిన 'జ్యువెల్ థీఫ్' సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతోంది. థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసిన మేకర్స్ డైరెక్ట్ ఓటీటీ రిలీజ్‌కి ప్లాన్ చేసిన విషయం తెల్సిందే. ఓటీటీ స్ట్రీమింగ్ కోసం సైఫ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హాలీవుడ్ సూపర్ హిట్ సిరీస్ మనీ హీస్ట్‌కు తెలుగు వర్షన్ అన్నట్లుగా 'జ్యువెల్ థీఫ్' సినిమా రూపొందింది అంటూ ప్రచారం చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ ఈమధ్య కాలంలో ఎక్కువగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్ పాత్రల్లోనే నటిస్తున్నాడు. కానీ ఈ సినిమాలో లీడ్ రోల్‌లో నటించడంతో ఆయన అభిమానులకు ఈ సినిమా చాలా స్పెషల్ కానుంది. కొన్ని కారణాల వల్ల ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి ఓటీటీ స్ట్రీమింగ్‌కి రెడీ చేశారు. సినిమా కథ మొత్తం ఒక ఖరీదైన వజ్రం దొంగతనం చుట్టూ తిరుగుతుంది. ఆ ఖరీదైన దొంగతనం చేసింది ఎవరు? చేయించింది ఎవరు అనే విషయాలు సినిమాకు మెయిన్ పాయింట్ కానున్నట్లు చెబుతున్నారు. సైఫ్ అలీ ఖాన్ గత ఏడాది తెలుగు ప్రేక్షకుల ముందుకు 'దేవర' సినిమాతో విలన్‌గా వచ్చిన విషయం తెల్సిందే. సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దేవర సినిమాలో సైఫ్ అలీ ఖాన్ పోషించిన పాత్రకు మంచి మార్కులు దక్కాయి. అంతే కాకుండా దేవర పార్ట్ 2 లో సైఫ్ పాత్ర మరింత ఆసక్తికరంగా ఉండబోతుంది అంటూ మేకర్స్ చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత సైఫ్ లీడ్ రోల్‌లో రూపొందిన సినిమా కావడంతో బాలీవుడ్‌లో ఒక వర్గం ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. కానీ సినిమా స్ట్రీమింగ్ మొదలు అయిన తర్వాత కచ్చితంగా సక్సెస్ టాక్ దక్కించుకుంటే అన్ని వర్గాల ప్రేక్షకులు చూసేందుకు ఆసక్తి చూపిస్తారని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. బాలీవుడ్‌లో ఇటీవల పఠాన్, వార్ వంటి సూపర్ హిట్ యాక్షన్ కమర్షియల్ సినిమాలను రూపొందించిన సిదార్థ్ ఆనంద్ 'జ్యువెల్ థీఫ్' సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. ఆయన ఈ సినిమా కథపై వర్క్ చేశాడని, వార్ సినిమా రేంజ్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాలో ఉంటాయనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.ద

ఈ సినిమాలో సైఫ్ అలీ ఖాన్‌తో పాటు జైదీప్ అహ్లావత్, కునాల్ కపూర్, నికితా దత్తాలు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఏప్రిల్ 25 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇలాంటి భారీ యాక్షన్ థ్రిల్లర్ సినిమాలను థియేటర్‌లో చూస్తే బాగుంటుంది కదా అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీలో సూపర్ హిట్ అయితే కనీసం వారం అయినా బిగ్ స్క్రీన్‌పై ఈ సినిమా స్క్రీనింగ్ అవుతుందేమో చూడాలి.

## కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం



చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో మిల్కీ బ్యూటీ అందంగా కనిపిస్తున్న నేపథ్యంలో స్టార్ హీరోలు ఈమెను ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ కొందరు ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు తమన్నా వరుసగా సినిమాలు చేసేంత సత్తా ఉంది. స్టార్ హీరోలకు పోటీగా ఆమె డాన్స్ చేయగలదు, కొత్త హీరోయిన్స్‌కి పోటీగా అందంగా కనిపించగలదు అంటూ ఈ ఫోటోలు చూస్తే నిరూపితం అవుతుందని నెటిజన్స్ అంటున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా ముందు ముందు బాలీవుడ్‌లోనూ బిజీ కావడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. వెబ్ సిరీస్‌ల్లో నటించడం ద్వారా నటిగా తనలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకుల ముందు పెట్టే ప్రయత్నాలు చేస్తుంది. మొత్తంగా తమన్నా ఇండస్ట్రీలో మరో పదేళ్ల పాటు ఇదే జోష్‌తో కొనసాగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అందమైన తమన్నా ఫోటోలు ఎప్పుడు ఇన్‌స్టాలో షేర్ చేసినా వైరల్ అవుతాయి. ఈసారి కూడా మిల్కీ బ్యూటీ తమన్నా తన అందంతో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైలింగ్ విషయంలో తమన్నా ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది. ఈసారి కూడా బ్లాక్ డ్రెస్‌లో మెరిసి పోతున్న తమన్నాకి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

## కన్నప్పకు సడన్ బ్రేక్.. క్షమించండి అంటూ విష్ణు క్లారిటీ!

పాన్ ఇండియా స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న సినిమా కన్నప్ప. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శివుడి భక్తుడైన కన్నప్ప కథను భారీ బడ్జెట్, టాప్ టెక్నికల్ విలువలతో రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి స్టార్ హీరోల ప్రత్యేక పాత్రలతో ఈ ప్రాజెక్ట్‌ను ఊహించని స్థాయిలో తీర్చిదిద్దేందుకు మేకర్స్ ఎంతో శ్రమిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే శివుడి సాంగ్ తో పాటు మరో లవ్ సాంగ్ కూడా మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. అలాగే ఎప్పటికప్పుడు పోస్టర్స్ తో కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయ్యేలా చేస్తున్నారు. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు. అసలైన ప్లాన్ ప్రకారం కన్నప్ప ఏప్రిల్ 25న విడుదల కావాల్సింది. కానీ తాజాగా విష్ణు మంచు తన సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ఒక ప్రకటనను జారీ చేశారు. ఇందులో ఆయన ఫ్యాన్స్‌కు ప్రేక్షకులకు ఓ సారీ చెప్పారు. "ఈ ప్రయాణం గొప్పదైంది. కానీ ఒక కీలక ఎపిసోడ్‌కి అవసరమైన %ఎఖీశ% వర్క్ కోసం కొన్ని వారాలు టైం కావాలి. అందుకే రిలీజ్ కొద్దిగా వాయిదా వేస్తున్నాం," అని పేర్కొన్నారు.విష్ణు మాట్లాడుతూ, ఈ సినిమా లార్డ్ శివుడికి అంకితంగా తెరకెక్కుతోందని, అందుకే ప్రతీ ఫ్రేమ్‌ని అత్యున్నత ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నామని చెప్పారు. పబ్లిక్‌లో ఉన్న అంచనాలకు తగ్గట్టుగా ఫినిషింగ్ ఇవ్వాలంటే కొన్ని విసిష్టమైన గ్రాఫిక్స్ వర్క్ అవసరం అవుతుందనీ, క్వాలిటీ విషయంలో రాజీ పడలేమని ఆయన స్పష్టంగా తెలిపారు. అదే ఈ ఆలస్యానికి కారణమని తెలిపారు. ఈ ప్రకటనతో ఒక్కసారిగా ప్రేక్షకులలో కొంత నిరాశ నెలకొన్నా, కథనంగా చూస్తే విష్ణు తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతమైనదే. పర్ఫెక్ట్ కంటెంట్ తో, ప్రేక్షకులకు మరిచిపోలేని విజువల్ ట్రీట్ అందించాలనే ఉద్దేశంతో విష్ణు టీం పనిచేస్తోంది. మొత్తానికి, కన్నప్ప ఆలస్యం అయిందన్న వార్తతో పాటు ఒక ధృఢమైన నమ్మకాన్ని విష్ణు తన పోస్ట్ ద్వారా ఇస్తున్నాడు. అది ఎంత ఆలస్యమైనా, ఫలితం మాత్రం అద్భుతంగానే ఉంటుందని తెలిపారు. ఇక త్వరలోనే మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.




Dear Fans Well-Wishers and Movie Lovers

Bringing #KANNAPPA to life has been an incredible journey, and we are committed to delivering a cinematic spectacle that meets the Highest Standards. To ensure this, we need a few more weeks to perfect a key episode requiring extensive VFX work. This means the release of the project will be a bit delayed.

We sincerely regret the wait and understand the anticipation surrounding this film. I truly appreciate your patience and support it means everything to us. Kannappa is a tribute to Lord Shiva's greatest devotee, and we want to present it in the most extraordinary way possible.

Our team is working tirelessly and we promise it will be worth it. We'll be back soon with an update and the New Release Date!

Thank you for standing with us.

Har Har Mahadev
Vishnu Manchu


Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620